18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
ఆదివారం | 6 ఏప్రిల్ 2025 | పేజీలు 11

## పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న ప్రధాన మంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు పద్మావతి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు భారత ప్రధాన మంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శక్తికాంతా దాస్ జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్,టిటిడి జెఈఓ వీరబ్రహ్మం, జాయింట్ కలెక్టర్ శుభమ్ బన్సల్ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య.





## రూ. 119 కోట్లు క్రీడాకారుల నిధులు

# రోజా దోచేసింది

**రోజా నోటి దూల వల్లే వైసీపీ 11 సీట్లకే పరిమితం**

**రోజాను అరెస్టు చేయడానికి వారెంట్ ఉంటే చాలు**

**వీకెండ్ పాలిటిషియన్‌గా మారిన జగన్ రెడ్డి**

**శాప్ చైర్మన్ రవి నాయుడు**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** వైసీపీ ప్రభుత్వంలో క్రీడల శాఖ మంత్రిగా ఉన్న ఆర్కే రోజా పేద క్రీడాకారులకు రూ.119 కోట్లను దోచేశారని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడు ఆరోపించారు. శనివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లోఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రవి నాయుడు మాట్లాడారు. మాజీ మంత్రి రోజాను అరెస్టు చేయటానికి దమ్ము అవసరం లేదని, పోలీస్ వారెంట్ ఉంటేచాలని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వ హయాంలో మంత్రిగా ఉన్న రోజా క్రీడాకారులకు చెందిన వందలాది కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడిందని దానిపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించిందన్నారు. త్వరలో రోజా శ్రీకృష్ణ జన్మస్థానానికి వెళ్లడం ఖాయమని జోష్యం చెప్పారు. రోజా క్రీడాకారుల డబ్బులతోనే బంగారు నగలు, నక్లెసులు, కార్లు, భూములు కొనుగోలు చేశారని ఆరోపించారు. రోజా నోటిదూల వల్లే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ కేవలం 11

మిగతా 2లో



# చిత్తూరు టీడీపీలో..

## పార్టీ కోసం కష్టపడ్డ వారికి కన్నీరు.. పడని వారికి పన్నీరు

# అసంతృప్తి సెగ

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అరాచక జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దెదించి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి అహర్నిశలు కష్టపడికృషి చేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు. వారు ఆశించిన విధంగానే జగన్మోహన్ రెడ్డిని గద్ద దించి కనివిని ఎరుగని రీతిలో తమ అధినేతను గెలిపించి ముఖ్యమంత్రిగా చేసుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కష్టపడ్డ తెలుగుదేశం పార్టీ కార్యకర్త నుండి నాయకుల వరకు అధిష్టానం ప్రాధాన్యతను కల్పిస్తూ జిల్లాల వారీగా వారికి సముచిత న్యాయం చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఒకలాగా ఉంటే రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన చిత్తూరు నియోజకవర్గంలో

మిగతా 8లో

**పార్టీ సీనియర్లతో విభేదిస్తున్న టీడీపీ యువ రక్తం**

**నియోజకవర్గ నూతన కమిటీ ఏర్పాటులో అలసత్వం**

**సుమారు 8 ఏళ్లుగా పాత కమిటీని కొనసాగుతున్న వైనం**

**నూతన కమిటీ ఏర్పాటుపై ఎమ్మెల్యే కసరత్తు**

**కష్టపడ్డ వారికి ప్రాధాన్యత వైపు ఎమ్మెల్యే అడుగులు**



# నిరంతర ప్రయత్నాలతోనే విజయాలు సాధ్యం

**చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నిరంతర ప్రయత్నాలతోనే విజయాలు సాధ్యమవుతాయని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. శనివారం నగరంలోని స్థానిక మిట్టూరులోని విజయం సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల 22వ వార్షికోత్సవ వేడుకలు ఆర్‌ఎల్‌ఎన్ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు కలెక్టర్ సుమిత్‌కుమార్, ప్రముఖ సినీ గేయ రచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్, పూతలపట్టు ఎమ్మెల్యే కలిగిరి మురళి మోహన్, వివేకానంద ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత రవీంద్ర చౌదరి విచ్చేశారు. ఇందులో భాగంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్నెట్ యుగంలో సమాచారం అందరికీ అందుబాటులో వుంటున్నదని, విద్యార్థులు టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేటి ఆధునిక యుగంలో ప్రతి విద్యార్థి విద్యతో పాటు నైపుణాల్యను కూడా అలవరుచోవాలని, ఆంగ్లభాషపై పట్టు సాధించాలని, సృజనాత్మకతను పెంచుకోవాలాలన్నారు. నేడు గ్రామీణ ప్రాంత విద్యార్థులు అద్భుత ఉద్యోగ అవకాశాలున్నాయని, క్రమశిక్షణతో ధృఢ చిత్తంతో లక్ష్యం వైపు ప్రయణించినపుడు విజయ సాధించవచ్చున్నారు. అందుబాటులో వున్న టెక్నాలజీని సద్వినియోగం చేసుకొంటూ




మిగతా 2లో



ఆంధ్రప్రదేశ్ హెూం మంత్రి వంగలపూడి అనిత తిరుపతికి విచ్చేసిన సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు సింగంశెట్టి సుబ్రహ్మణ్యం, వెంకట్‌రాయల్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంధ్ర సరిహద్దులో భారీ దోపిడీ

**ఆంధ్ర-తమిళనాడు సరిహద్దుల్లో కారును అడ్డగించి 3.75 కిలోల బంగారం దోపిడీ..**

**వేలూరు నుండి కేజీఎఫ్ కారులో తరలిస్తుండగా ఘటన..**

**వి.కోట అర్బన్ సీఐ సోమశేఖర్ రెడ్డిని అభినందించిన ఎస్పీ మణికంఠ చందోలు**

**వి.కోట, మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని నాయకనేరి అటవీ ప్రాంతంలో దారికాచి కారులో ప్రయాణిస్తున్న వ్యాపారిని కత్తులతో బెదిరించి బంగారాన్ని లాకెళ్లిన ఐదుగురు దుండగులు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి ముమ్మరంగా దర్యాప్తుకు ఆదేశించిన జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు. పోలీసుల అదుపులో ప్రధాన నిందితులు కేజీఎఫ్ సంబంధించిన కౌన్సిలర్ జైపాల్ అతని దగ్గర నుండి భారీగా బంగారుని రికవరీ చేశారు. జైపాల్ గతంలో కేజిఎఫ్‌లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయాడు. తర్వాత కాంగ్రెస్ పార్టీలో కొన్ని పదవులు పొందాడు. ప్రస్తుతం కేజీఎఫ్‌లో ఏడో వార్డుకి కౌన్సిలర్‌గా నియమితుడయ్యాడు. అతడు నుంచి రూ.3కోట్ల విలువైన బంగారం కడ్డీల



నిందితుడు జైపాల్

మిగతా 2లో

## బాబూ జగ్జీవన్ రామ్ సేవలు ఎనలేనివి

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** భారత దేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది బాబూ జగ్జీవన్ రామ్, జీవితం చిరస్మరణీయం, ఆదర్శనీయమని సూళ్లూరుపేట యం.పి.డిఓ పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశ మాజీ ప్రధాని బాబూ జగ్జివన్ రామ్, జీవితం దేశానికే ఆదర్శనీయమన్నారు. ఆలాంటి గొప్ప నాయుకుడు జయంతీని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర కార్యక్రమంగా జరుపుకోవాలని ఆదేశించడంతో ఈ రోజు ఆయన జయంతిని జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.



## పోరాట యోధుడు బాబు జగ్జీవన్ రావ్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** పోరాటాల యోధుడు, అణగారిన వర్గాల అభివృద్ధికి నిరంతర కృషివలుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్తగా, వ్యవసాయ శాఖ మంత్రిగా, కార్మిక శాఖ మంత్రిగా భారత ఉప ప్రధానిగా దేశానికి సేవలందించిన బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతిని పురస్కరించుకుని శనివారం నగరంలోని పివికేన్ ప్రభుత్వ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి జీవన్ జ్యోతి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రాయ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నేటితరం యువతకు, రాజకీయ నాయకులకు బాబు జగ్జీవన్ రావ్ ప్రదర్శ ప్రాయుడన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర, కళాశాల అధ్యాపకులు ఎస్ రెడ్డి భాష సిబ్బంది చిట్టిబాబు విద్యార్థులు పాల్గొన్నారు.




## పట్టణంలో హనుమాన్ ర్యాలీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** శ్రీరామ నవమి పురస్కరించుకుని పట్టణంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హనుమాన్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో శనివారం సాయంత్రం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హనుమాన్ బైక్ ర్యాలీ ఘనంగా జరిగింది. శ్రీరామనవమి పురస్కరించుకొని జరిగిన ఈ బైక్ ర్యాలీ రెండవ పట్టణంలోని సిరామిక్ కాలేజీ దగ్గర ఉన్న ఆంజనేయ స్వామి దేవస్థానం నుండి మొదలై రెండవ పట్టణం నుండి, 1వ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీ కోనేటి మిట్ట కోదండరామస్వామి దేవస్థానం వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు మురళి రెడ్డి, రమణయ్య, వంగా ప్రసాద్ రెడ్డి, కోట సునీల్ కుమార్, మాదవయ్య జి.రామసుబ్బారెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు దయాకర్, బాలయ్య నాయుడు, మన్నూరు మల్లికార్జున, మనోజ్, కె సనత్ కుమార్ రెడ్డి, పెద్ద సంఖ్యలో బిజెపి. విశ్వ హిందూ పరిషత్ ఆర్‌ఎస్‌ఎస్, ఎబివిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగజీవన్ రామ్

### మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ అణగారిన వర్గాల



ఆశాజ్యోతి అని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కొనియాడారు. శనివారం నాయుడుపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలాలు అణగారిన వర్గాలకు అందేందుకు మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ విశేష కృషి చేశారని తెలిపారు. దేశంలో హరిత విప్లవానికి హాజుడు బాబు జగజీవన్ రామ్ అన్నారు. దేశవ్యాప్తంగా బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటున్నారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడు పేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్, సూళ్లూరుపేట నియోజకవర్గం వైసీపీ మహిళా అధ్యక్షురాలు ఈదా రత్నశ్రీ, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ షబ్బీర్, మున్సిపల్ కౌన్సిలర్లు చదలవాడ కుమార్,కావేరి పాకం అశోక్ కుమార్,వైసిపి నాయకులు నాగిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి, పేటచంద్రారెడ్డి,పేర్నాటి రాహుల్, షేక్ రహంతుల్లా, కట్టంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,గంధవల్లి సిద్దయ్య గంధవల్లి భరత్, పలువురు నాయకులు ఉన్నారు.

## రూ. 118 కోట్లు క్రీడాకారుల నిధులు రోజా దోచేసింది

(మొదటిపేజీ తరువాయి)

సీట్లకే పరిమితమైందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ఏక వచనంతో మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. మాజీ మంత్రి రోజా చెన్నైలో మకాం వేసిందని, ఆమెకు చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో జరిగే అభివృద్ధి సంక్షేమం గురించి ఏమి తెలుసునని ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి వీకెండ్ పొలిటిషన్‌గా మారిపోయారని, కర్ణాటకలో బిజినెస్‌లు చూసుకుంటున్న జగన్ అక్కడే ఉండిపోవాలని సూచించారు. తిరుపతిలో ఉన్న వైసీపీ నాయకులు పగటివేషగాళ్లు లాగా తయారయ్యారని, భూమన కుటుంబాన్ని ప్రజలు చీదరించుకున్న ఇంకా ప్రజలను మభ్య పెట్టాలనుకోవడం సిగ్గుచేటు అన్నారు.

రాష్ట్రం లో విద్యుత్ చార్జీలను పెంచలేదన్న విషయం భూమన అభినయ రెడ్డికి తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. విద్యుత్ భూమన అభినయ రెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. భూమన అభినయ రెడ్డి రాజకీయ పరిజ్ఞానం లేకుండా మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తిరుపతి నియోజకవర్గంలో భూమన భూభాగోతం అందరికీ తెలిసిందేనన్నారు. టిడిఆర్ బండ్ల కుంభకోణంలో అసలు పాత్రధారి భూమన అధినాయక్ రెడ్డి అని, త్వరలో ఆ కుటుంబం జైలుకు పోవడం ఖాయమన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను అభివృద్ధి చేస్తే తప్పేంటని వైసీపీ నేతలను ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని వైసీపీ నేతలకు రవి నాయుడు తీవ్రంగా హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి నైనార్ మహేష్ యాదవ్, తెలుగు యువత తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కృష్ణా యాదవ్, యువత నాయకులు హేమంత్ రాయల్, సందీప్ పాల్గొన్నారు.

## నిరంతర ప్రయత్నాలతోనే విజయాలు సాధ్యం

(మొదటిపేజీ తరువాయి)

చెడు వైపు ఆకర్షణ కాకుండా తమ భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలన్నారు. అనంతరం ప్రముఖ సినీ గేయరచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ మాట్లాడుతూ విద్య కేవలం ఉపాధి కోసం మాత్రమే కాకుండా, జీవితం పట్ల బాధ్యత, సమాజం పట్ల గౌరవభావం కలిగి వుండాలన్నారు. ప్రతి అవమానాన్ని అవకాశంగా మలచుకోని అభివృద్ధి పదం వైపు దూసుకెళ్లాలన్నారు. తెలుగుభాష పై తన మక్కువలను వివిధ పాటల రూపంలో విశేషంగా చెప్పారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు తన పాటల రూపంలోనే సమాధానాలిస్తూ సభాప్రాంగణాన్ని ఉత్తేజపరచారు. తన జీవితం ప్రారంభం నుండి ఆస్కార్ గెలవడం దాకా జరిగిన జ్ఞానాన్ని తెలుగు పాటల ద్వారా చమత్కారంగా విన్నవించారు. తదనంతరం విజయం విద్యా సంస్థల అధినేత డా. ఎం.తేజోమూర్తి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో ఎదగాలంతే సానుకూల దృక్పథం, అంకితభావం, క్రమశిక్షణ, సమస్యలను అధిగమించే శక్తి. ప్రజ్ఞా పాటవాలు అలవరుచుకోవాలన్నారు. దేశానికి వెనుముక అయినటువంటి రైతు కుటుంబంలో పుట్టి తమ విజ్ఞానాలతో, చదువులతో ఎంతోమంది ఉన్నత స్థానాలలో ఉన్నారని, అందుకు తమ విద్యార్థులే ఉదాహరణలని కొంత మంది పూర్వ విద్యార్థుల గురించి తెలిపారు. విజయం విద్యాసంస్థల అకడమిక్ డైరక్టర్ డా. శైలజామూర్తి వార్షిక నివేదికను సమర్పిస్తూ 2000 సంలో చిన్న కోచింగ్ సెంటర్ గా ప్రారంభించి నేడు కెజి నుండి పి.జి వరకు ఎనిమిది వేలకు పైగా విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తూ, ఉత్తమ శిఖరాలు అందుకొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంధ్ర సరిహద్దులో భారీ దోపిడీ

(మొదటిపేజీ తరువాయి)

రికవరీకి చేసిన పోలీసులు,రెండు రోజులు నుంచి నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి శోధించి ఎట్ట కేకలకు బంగారాన్ని పట్టుకున్నారు. వి.కోట అర్బన్ సీఐ సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పడి 24 గంటల్లో కేసుని ఛేదించి నా జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు అభినందించారు. విధుల్లో సమర్థవంతంగా పనిచేస్తూ ఇటువంటి అధికారులు ఉంటే ఎక్కడ క్రైమ్ రేటు తగ్గుతుందని కొనియాడారు. ఎస్‌బి నల్లి భాస్కర్. వి.కోటా సిఐ సోమశేఖర్ గంగవరం సీఐ. బైరెడ్డిపల్లి ఎస్సై, ప్రత్యేక బృందాలతో ఎట్టకేకలతో




భారీ దోపిడీ దొంగలను అదుపులో తీసుకున్న పోలీసులు.

## గ్రామాల అభివృద్దే చంద్రన్న తారకమంత్రం

### ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

### నాగలాపురం మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

**పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:** గ్రామాల అభివృద్దే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తారక మంత్రమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శనివారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నాగలాపురం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ, ప్రారంభోత్సవాలు చేశారు. ఉదయం 9 గంటలకు నాగలాపురం మండలం కాళంజేరి గ్రామానికి చేరుకొని ఉపాధి హామీ నిధులతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. తదుపరి 9.30 గంటలకు కృష్ణాపురం చేరుకొని సీసీ రోడ్డు ప్రారంభోత్సవం చేపట్టారు. అనంతరం ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించే పశువుల తొట్టెకు భూమి పూజ చేశారు. అక్కడ నుండి నాగలాపురంలోని కోటవీధిలో నిర్మించిన సిసి రోడ్డును, మిరప తోట వద్ద నిర్మించిన సిమెంటురోడ్డు ఎమ్మెల్యే ప్రారంభించారు. చివరగా ఉదయం 11 గంటలకు ఎస్‌ఎస్ పురం పంచాయతీలోని అడవి కండ్రిక వద్ద నిర్మించిన నూతన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. తదుపరి బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మన రాష్ట్రంలో నిధులు కొరత ఉన్నా అభివృద్దిలో తగ్గేది లేదని తమ అధినేత నిరూపిస్తున్నారన్నా రు. ఈ కార్యక్రమా లలో మండలంలోని అందరూ అధికారులు, ప్రజాప్రతినిధు లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తిలో మెగా జాబ్ మేళా

### ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఎస్‌ఎస్ కళ్యాణ మండపంలో ఏప్రిల్ 15 వతేదీ మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుందని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం జాబ్ మేళాలో 15 కంపెనీలు ప్రతినిధులు పాల్గొని స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తారని తెలియజేశారు. స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## జగ్జీవన్‌రామ్ జీవితం ఆదర్శం:ఎంపీడీఓ

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** అంటరానితనం,అణచివేతకు గురైన దళితుల పక్షాన నిలబడి




కులవివక్షపై పోరాడిన తొలి నాయకుడు బాబూ జగ్జీవన్ రామ్ అని చిట్టమూరు ఎంపీడీవో మనోహర్ గౌడ్ అన్నారు. శనివారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని స్థానిక మండల పరిషత్, రెవెన్యూ కార్యాలయాలలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మాట్లాడుతూ ఉపప్రధానిగా, సంఘసంస్కర్తగా, కార్మిక శాఖ మంత్రిగా, దేశాభి వృద్ధి ప్రధాతగా జగ్జీవన్ రామ్ జీవితం ఆదర్శ ప్రాయమని కొని యాడారు.అణగారిన కులాల కు వెన్నె ముకగా నిలిచి వారి అభివృద్ధికి కృషి చేసిన మానవతా వాదన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం అలు పెరుగని పోరాటం చేసి, దళిత జనోద్ధారణ కోసం ఎనలేని సేవ లందించార న్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది ప్రసాద్, చెంగయ్య వీఆర్వోలు వెంకటేష్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్‌ఆర్ఎస్ సమస్యను రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్తాం

**ప్రజా ఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘం**

**చిత్తూరు, మేజర్‌న్యూస్:** వైద్య శాఖలో ప్రజా ఆరోగ్య, వైద్య ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయినటువంటి ఎఫ్ఆర్ఎస్ సమస్యను రాష్ట్ర నాయకత్వ దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని ప్రజా ఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం ఆ సంఘ కార్యవర్గ సమావేశం జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ భవన్ నందు నిర్వహించారు. లక్ష్మీనారాయణ మాట్లా




డుతు యూనియన్ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా వ్యాప్తంగా అన్ని తాలూకాలలో సంఘ కార్యవర్గాన్ని ఎన్నుకొని యూనియన్ మరింత బలోపేతం చేయడానికి కార్యచరణ చేపడుద్దామన్నారు. ప్రస్తుతం మన ఉద్యోగులను వేధిస్తున్న సమస్య ఒకటేనని అది ఎఫ్ఆర్ఎస్ అని దానిపై రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి రాష్ట్రవ్యాప్తంగా ఓ కార్యచరణను రూపొందించి ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భోగేశ్వర పిల్లై, రాష్ట్ర సంయుక్త ప్రధాన కార్యదర్శి శివయ్య, జిల్లా కోశాధికారి జయంతి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు శ్రీనివాసమూర్తి, రాజశేఖర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుల ఆత్మీయ సమావేశం

**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని కొక్కుపాడు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయ



కులు పలగాటి భాస్కర్‌రెడ్డి స్వగృహంలో శనివారం సాయంత్రం ఆత్మీయ సమా వేశంలో గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్‌కుమార్ పాల్గొన్నారు. ఆది వారం గూడూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో జరిగే ప్రముఖ పారిశ్రామిక వేత్త గంగప్రసాద్ జన్మదిన వేడుకలకు టీడీపీ నాయకులను ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఆత్మీయ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ జలీల్ అహ్మద్, నెల్లూరు మోహన్ రెడ్డి, తీగల సురేష్ బాబు, నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ తిప్పారెడ్డికి డాక్టరేట్ ప్రదానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నగరంలోని స్థానిక డాక్టర్ అంబేద్కర్ గ్లోబల్ "లా ఇన్స్టిట్యూట్" చైర్మన్ అండ్ డైరెక్టర్ డాక్టర్ తిప్పారెడ్డికి భారత్ ఇన్సిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ డీమ్డ్ టు బి యూని వర్సిటీ నిర్వహించిన 41వ స్నాతకోత్సవ కార్యక్రమంలో న్యాయ శాస్త్రంలో డాక్టరేట్ ప్రదానం చేసింది. భారతదేశం




లో రిజర్వేషన్ వ్యవస్థపై అనుభావిక అధ్యయనం తమిళనాడు రాష్ట్రానికి ప్రత్యేక ప్రాధాన్యతతో విధానంలో సమస్యలు, దృక్పథాల విశ్లేషణ అనే థీసిస్‌పై పిహెచ్.డి డిగ్రీని ప్రదానం చేశారు. వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.సుందరరాజన్, ఉన్నత విద్యామంత్రి డాక్టర్ గోవి చెజి యాన్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మదన్ మోహన్ ట్రిప్ అడ్వైజర్, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ మంత్రిత్వ శాఖ, విశ్వవిద్యా లయ చైర్మన్ డాక్టర్ ఎస్.జగత్రాక్షకన్ సమక్షంలో డాక్టరేట్ ప్రదానం చేశారు. పరిశోధన ప్రధాన లక్ష్యం, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 కింద సమానత్వ సూత్రాన్ని సాధించ డానికి, ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన తరగతులలోని అత్యంత పేదలకు రిజర్వేషన్ విధానాన్ని విస్తరించాలి. రిజర్వేషన్ విధానం ద్వారా లబ్ది పొంది, ఉన్నతస్థితిలో ఉన్నవారికి కూడా మళ్లీ రిజర్వేషన్లు వర్తించడం వల్ల ఇదే ఎస్సీ ఎస్టీలోని పేదలకు ఇది చేరడం లేదని ఇందులో మార్పులు తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. డాక్టరేట్ అందుకున్న తిప్పారెడ్డి ని పలు విద్యాసంస్థల అధినేతలు అభినందనలు తెలియజేశారు.

## సమ సమాజ స్థాపనకు పోరాడిన గొప్పవ్యక్తి జగజ్జీవన్‌రామ్ :ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** సమ సమాజ స్థాపన కోసం పోరాడిన ధీశాలి స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్‌రామ్ అని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ కొనియాడారు. టవర్‌క్లాక్ వద్ద శని వారం బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో సబ్ కలెక్టర్ రాఘ వేంద్ర మీనతో కలసి పాల్గొన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుల రహిత సమాజం కోసం






పోరాడిన మహనీయుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అని కొనియా డారు. సమ సమాజ నిర్మాణం కోసం జీవితాంతం పోరాడిన చైతన్య మూర్తి బాబు జగజ్జీవన్ రామ్ అని కొనియాడారు. పేదలకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దరఖాస్తులో యల్లశిరమ్మ విగ్రహ ప్రతిష్ట

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని దరఖాస్తులో యల్లశిరమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈనెల 1వ తేదీ నుండి ఐదు రోజులు విగ్రహ స్థాపనకు సంబంధించిన కార్యక్రమాలను వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించి న గ్రామస్తులు శుక్రవారం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా చేపట్టారు. శనివారం పొంగళ్లను నిర్వహించారు. దరఖాస్తు లో నూతనంగా నిర్మించిన ఆలయంలో గ్రామస్తులందరూ కలిసికట్టు గా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేశారు.భారతీయ జనతా పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందించి, ఆధ్యాత్మిక చింతనతో అమ్మవారి విగ్రహాన్ని సొంత నిధులతో



సమకూర్చగా కార్యక్రమాలన్నింటిలో పాలుపంచుకుని, కుటుంబ సమేతంగా విగ్రహ స్థాపన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడంపై పలువురు అభినందించారు.పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు గ్రామస్తులు వసతులు ఏర్పాటు చేసి, తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.



## జగజ్జీవన్ రామ్‌కు ఘనంగా నివాళి

**వాకాడు, మేజర్ న్యూస్:** తహసీల్దార్ కార్యాలయంలో దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా శనివారం డిప్యూటీ తాసిల్దార్ సందీప్ జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రతియేటా ఏప్రిల్ 5వ తేదీన ప్రముఖ జాతీయ నాయకుడు, సామాజిక న్యాయం కోసం పోరాడిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించుకుంటాం. బీహార్లోని చాంద్వాలో ఒక దళిత కుటుంబంలో జన్మించిన జగ్జీవన్ రామ్ చిన్నతనంలోనే వివక్షను ఎదుర్కొన్నారు. వివక్షను ఎదుర్కొన్నప్పటికీ అతను విద్యను అభ్యసించాడు మరియు బనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుంచి, తర్వాత కలకత్తా విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రుడయ్యారు. చదువుకునే సమయంలో వివక్షను ఎదుర్కొన్న సంఘటనలు సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడాలనే అతని దృఢ సంకల్పానికి ఆజ్యం పోశాయన్నారు. నివాళులు అర్పించిన వారిలో వీఆర్వో విల్సన్, వీఆర్ఏలు ఉన్నారు.

## బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:**

బాబు జగజ్జివాన్ రావు 117వ జయంతిని పురస్కరించుకొని ఉడతా వారి పార్లపల్లి గ్రామంలో వేడుకలు గనంగా నిర్వహించరు.శనివారం జరిగిన కార్యక్రమంలో భాగంగా మండల సెల్ అధ్యక్షులు మేకల కుమార్ జగజ్జివాన్ రామ్‌కు పూల మాల వేసి అతని యెక్క ఘనతని అందరికి వివరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గంగిపాక వెంకటయ్య, రవి, రాజా, చంద్ర మోహన్, వాసు, ఆనంద్ నాగేశ్వరావు, మధు, పాండు, పురేంద్ర, వెంకటరమణ కృష్ణయ్య, వెంకటేష్, లీల, గ్రామ యువత, గ్రామస్తులు ఈ జయంతి వేడుకలో పాల్గున్నారు.



## శ్రీరామ నవమి పురస్కరించుకొని సీతారామ కళ్యాణం

**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని చిట్టేడు గ్రామం లోని పురాతన సీతా సమేత కోదండ రామ స్వామి వారి దేవస్థానంలో శ్రీరామనవమి వేడుకలు ఘనం గా జరగనున్నాయి. ఆదివారం ఉదయం అభిషే కంతో మొదలు మంగళవారం స్వామివారి ఊరే గింపు ఉత్సవంతో ముగుస్తుంది. ఆదివారం ఉద యం స్వామివారికి అభిషేకాలు అర్చనలు, అనంత రం మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ జరుగు తుంది. సాయంత్రం సామూహిక హారతి, వల్లకీసేవ భజన కార్యక్రమాలు జరుగుతాయి. రెండవ రోజు సోమవారం ఉదయం స్వామివారికి అభిషేక అర్చన పూజ కార్యక్ర మాలను నిర్వహించి, సాయంత్రం చిన్న పిల్లలతో భరతనాట్యం భజన కార్యక్రమాలు జరుగును. మూడవరోజు మంగళవారం ఉదయం స్వామి, అమ్మవార్లకు అభిషేకాలు, అనంతరం సాయంకాలం స్వస్తి



శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉత్తరాయ ణం వసంత ఋతువు చైత్ర మాస శుక్లపక్ష ఏకాదశి తేది 8వ తేది రాత్రి 7 మొదలు 9 లోగా వంశోద్భ వులు, మిధిలా నగరాధిపతి జనక మహారాజు పుత్రిక సీతామహాలక్ష్మిని రఘు వంశోద్భవులు, అయోధ్య నగరా ధిపతి దశరథ మహారాజు పుత్రుడు శ్రీరామచంద్ర స్వామికి ఇచ్చి కళ్యాణ మహోత్సవ వేడుకలు జరుగును, అనంతరం 9వ తారీకు తెల్ల వారుజామున కేరళ బృందం వారిచే చండా మేళంతో స్వామివారి ఊరేగింపు జరుగుతున్నట్లు, దేవాలయ భక్త బృందం తెలియజేశారు, ఈ కార్యక్రమానికి భక్తులందరూ విచ్చేసి స్వామివారి ఆశీస్సులు పొందవలసిందిగా తెలియజేశారు.

# స్విమ్స్‌లో "నిరంతర వైద్య విద్యా కార్యక్రమం" విజయవంతం

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఇమ్యూనో హేమటోలజీ బ్లడ్ ట్రాన్స్ ఫ్యూజన్, ఎమర్జెన్సీ మెడిసిన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం 2.00 గంటలకు శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు నిరంతర వైద్య విద్యా కార్యక్రమం (సి.ఎం.ఇ)ను నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ రామ్ తెలియజేశారు.



ఇమ్యూనో హేమటోలజీ బ్లడ్ ట్రాన్స్ ఫ్యూజన్ విభాగం అసోసియేట్ ప్రొ డా సురేష్ బాబు, ప్రిన్సిపల్ ఆఫ్ ప్లాస్మా పెరిసిస్ టెక్నిక్ ఇండికేషన్స్ బెస్ట్ ప్రాక్టీసిస్)" ప్లాస్మాఫెరిసిస్ లేదా చికిత్సా ప్లాస్మా మార్పిడి, రక్తాన్ని తొలగించడం సెల్యులర్ భాగాల నుండి వేరు చేయడం. ప్లాస్మాను విస్మరించడం సెలైన్ వంటి ప్రత్యామ్మాయ ద్రవంతో సెల్యులర్ భాగాలను తిరిగి ఇవ్వడం ఉంటుందని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలిపారు. ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగం అసోసియేట్ ప్రొ. డా ప్రకాష్ బాబు (ప్లాస్మా ఫెరిసిస్ ఆన్ ది ఇ.డి., క్రిటికల్ కేర్) ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ క్రిటికల్ కేర్ సెట్టింగ్‌లలో ప్లాస్మా పెలసిస్. లేదా థెరప్యూటిక్ ప్లాస్మా ఎక్స్చేంజ్ అనేది రక్తం నుండి ప్లాస్మాను తీసివేసి దానిని భర్తీ చేసే ప్రక్రియ. ఇది ఆటోఆంటిబాడీస్ లేదా టాక్సిన్స్ వంటి హానికరమైన పదార్థాలను తొలగించడం ద్వారా వివిధ పరిస్థితులకు చికిత్స చేయడానికి ఉపయోగపడుతుందని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలిపారు. ఇమ్యూనో హేమటోలజీ , బ్లడ్ ట్రాన్స్ ఫ్యూజన్ విభాగం అసిస్టెంట్ ప్రొ? డా ప్రవీణ్ ప్లాస్మాఫెరిసిస్ ఎప్పుడు, ఎందుకు ఎలా చేసుకోవాలి) అనే అంశంపై, ప్లాస్మాఫెరిసిస్, ఇంట్రావీనస్ ఇమ్యునోగ్లోబులిన్ రెండు కొన్ని ఆటో ఇమ్మున్, న్యూరోమస్కులర్ డిజార్డర్లకు చికిత్స చేయడానికి ఉపయోగప డుతుందని, అయితే అవి వేర్వేరు యంత్రంగాల ద్వారా పనిచేస్తాయని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగం అసిస్టెంట్ ప్రొ డా రోహిత్ గుప్తా (ఎమర్జెన్సీ ప్లాస్మా ఫెరిసిస్ యొక్క సమస్యలను నిర్వహించడం) ఎమర్జెన్సీ ప్లామ్మా ఫెరిసిస్ సమస్యలను నిర్వహించడంలో, హైపోలాల్సెమియా, అల్పోష్ణస్థితి, హైపోటెన్షన్, రక్తమార్పిడి ప్రతిచర్యల వంటి సాధారణ సమస్యలకు కాల్సియం మెగ్నీషియం పునస్థాపన, వేడెక్కడం, ద్రవ పునరుజ్జీవనం రోగలక్షణ చికిత్సతో తక్షణ అవసరం అని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ బ్లడ్ బ్యాంక్ విభాగాధిపతి డా శ్రీధర్ బాబు, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాధిపతి డా. క్రిష్ణసింహా రెడ్డి.బ్లడ్ బ్యాంక్ విభాగం, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగపు వైద్యులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేశానికి ఎనలేని సేవలు చేసిన మహెూన్నత వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్ : తుడా ఉపాధ్యక్షురాలు మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** భారతదేశానికి ఎనలేని సేవలు అందించిన మహెూన్నత వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్ అని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య కొనియాడారు. బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను తుడా కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడే కాకుండా దేశంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప నాయకుడు అన్నారు. పిన్న వయసులోనే మంత్రిగా, రక్షణ మంత్రిగా, ఉప ప్రధానిగా కూడా ఆయన దేశానికి చేసిన సేవలు, సంస్కరణలు గొప్పవి అన్నారు. ఆయన బాటలో నేటి తరం పయనించాలన్నారు. ఈ వేడుకల్లో ఇంచార్జి సెక్రెటరీ కృష్ణా రెడ్డి, పిఓ. దేవికుమారి, ఈఈ రవీంద్ర, ఉద్యానవన శాఖాధికారి మాలతి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## వేద గణితం, అబాకస్‌లు గణిత అభ్యసనానికి అత్యావశ్యకం

**: ఎస్వీయూ ఉపకులపతి**

**తిరుపతి బ్యూరో మేజర్‌న్యూస్:** ఆర్కే గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్, వీక్ష ది స్కూల్%ఆర్కే అబాకస్ యొక్క 13వ వార్షికోత్సవం తిరుపతిలోని న్యూ బాలాజీ కాలనీలో స్థానిక సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేద గణితం, అబాకస్ ప్రాచీన భారతావని ప్రపంచానికి అందించిన గణితశాస్త్రాలనీ, వేద గణితం అనేది సంఖ్యా గణనలను త్వరగా, వేగంగా పరిష్కరించడానికి ఉపయోగించే 16 ప్రధాన సూత్రాలు, 13 ఉప సూత్రాల సమాహారం అనీ, వీటి అన్వయం ద్వారా అంకగణితం, బీజగణితం, జ్యామితి, కాలిక్యులస్, కోనిక్స్ అంశాల లోని సమస్యల పరిష్కారానికి త్వరగా మరియు ఖచ్చితంగా నిర్వహించడానికి సహాయపడతాయన్నారు. మరో పక్క అబాకస్ ప్రాచీన భారతావనిలో చాంటింగ్ పూసల లెక్కింపు నుంచి ఉద్భవించిందని, ప్రస్తుత కంప్యూటర్ భాష బైనరీ డిజిట్ దీనినించే ఉద్భవించింది అన్నారు. అబాకస్ అన్నది మానవ లెక్కింపు సాధనం, మానసిక గణిత నైపుణ్యాలను పెంపొందించడానికి, దూరదృష్టి నీ, జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి మరియు గణిత భావనలపై లోతైన అవగాహనను పెంపొందించడానికి ఉపయోగపడుతుందన్నారు. ఇలాంటి ప్రక్రియను విద్యార్థులకు నిరంతరం అందిస్తున్న ఆర్కే విద్యాసంస్థలను అభినందిస్తూ, ఈ సంస్థ భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరాలని ఆకాంక్షించారు. అతిధుల ఉపన్యాసం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్- ఎయిడ్ స్కూల్స్ మానేజ్మెంట్ అసోసియేషన్ (అప్సా)రాయసీమ జోనల్ ప్రెసిడెంట్ %ఉ% విశ్వం స్కూల్స్ అధినేత డాక్టర్. నేను విశ్వనాథరెడ్డి, గీతం గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత డాక్టర్.తమ్మినేని వెంకటేశ్వర్లు, నలంద హై స్కూల్ అధినేత ఓ. వెంకటరమణ రెడ్డి, ఎమ్. ఎమ్. బి. జి స్కూల్స్ అధినేత భాస్కర రాజు, విహెచ్చి రాష్ట్ర ఈస్యూటీ కమిటీ మెంబెర్ %టీ%.సుమతీ రెడ్డి, సారా హాస్పిటల్ అధినేత డా. రణధీర్, యస్. వి. ఐటిఐ కాలేజీ అధినేత ఓంప్రకాష్, ఎస్వీయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.పాకనాటి హరికృష్ణ,అన్నమయ్య డాన్స్ అకాడమీ అధినేతలు డాక్టర్. శ్రీరామ్ బాబు వినయ శ్రీ, ఆర్కే విద్యాసంస్థ అధినేత డాక్టర్.తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి, డైరెక్టర్ ఆర్. కె విమల, అనగాని రెడ్డప్ప,చిట్టి, శశి యాదవ్, యూత్ శ్రీనివాస్, సి ఆర్ ఎస్ రవిచంద్ర, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నటుడు సుమన్‌ను కలిసిన డాక్టర్ నారాయణ గౌడ్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ హైదరాబాద్ షూటింగ్ లో ఉన్న ప్రముఖ సినీ నటుడు సుమన్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ మాట్లాడుతూ..అనేక పౌరాణిక పాత్రల్లో నటిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న నటుడు సుమన్ హైదరాబాదులో షూటింగ్లో కలవడం ఆనందదాయకమన్నారు.ఆయన భవిష్యత్తులో మరెన్నో పౌరాణిక పాత్రల్లో నటించాలని కలియుగ వెంకటేశ్వర స్వామిని కోరుకున్నారు.

# కరియమాణిక్యస్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి యేటా నిర్వహించండి

## - ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

**నగరి, మేజర్‌న్యూస్:** పట్టణంలో టీటీడీ అనుబంధంలో ఉన్న శ్రీ భూనీలాదేవి సమేత కరియమాణిక్యస్వామి ఆలయంలో ప్రతి యేటా బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని ఆలయ అభివృద్ధి సలహా కమిటీ సభ్యులు టీటీడీ ఈఓ. శ్యామలరావ్‌కు వినతిపత్రం అందించారు. చారిత్రక ప్రసిద్ధి పొందిన కరియమాణిక్యస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించాలంటూ ఆలయ అభివృద్ధి సలహా కమిటీ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ విన్నవించుకున్న మేరకు ఆయన ఇచ్చిన సలహాలు, సూచనలతో ఎమ్మెల్యే సిఫారసు పత్రంతో సలహా కమిటీ సభ్యులు టీటీడీ ఈవోకు విన్నవించుకున్నారు. రథసప్తమి, గరుడసేవ, ఊంజల్‌సేవ, పవిత్రోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల్లో ఆలయంలో పూజలు విశేషంగా జరుగుతుందని, భక్తులు వేల సంఖ్యలో పాల్గొంటున్నారని తెలియజేశారు. వైకుంఠ ఏకాదశికి పర్వదినాన భక్తులు 30 వేలకు పైచిలుకు విచ్చేయడం స్థానిక ఆలయాల పరిధిలో ప్రత్యేకతను సారించుకుందన్నారు. బ్రహ్మోత్సవాలను నిర్వహించిన ఆలయ కీర్తిని ఇనుమడింపచేసినవారౌతరన్నారు. ఉత్సవ వాహనాలు కొన్నింటిని సిద్దం చేసి విరాళంగా అందించడానికి కూడా దాతలు సిద్ధంగా ఉన్నారన్నారు. సభ్యుల విన్నపానికి ఈవో సానుకులంగా స్పందించారు. త్వరలో ఈ అంశంపై చర్యలు తీసుకోవాలని జేఈఓకు ఉత్తర్వులు ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ సేవకులు ఆనసురేష్, జి.జ్యోతినాయుడు, జి.రాజశేఖర్, ఆనం విజయలక్ష్మి, తులసి, మురళీమోహన్, మనోహర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శ నాయకుడు బాబు జగజ్జీవన్ రామ్

**- మేయర్ డాక్టర్ శిరీష**

**- మహెూన్నత నాయకుణ్ని స్మరించుకోవడం అదృష్టం - కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నేటి యువతకు ఆదర్శ నేత బాబు జగజ్జీవన్ రామ్ అని, ఆయన సేవలు మరువలేనివి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అన్నారు. బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నగరపాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్లు శైలజ, అనిత, కుమారి, రేవతి, కల్పన తదితరులు పాల్గొని పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడి సాధించిన గొప్ప నాయకుడు అన్నారు. గొప్ప మానవతావాది అయిన ఆయన ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. ఆయన అడుగుజాడల్లో నడిచి దేశ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ జయంతి వేడుకల్లో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ శక్తికంఠ దాస్, బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు తెలంగాణ బిజెపి ఎంపీ రఘునందన్ రావులు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

### శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్న సినీ దర్శకుడు నాగ్ అశ్విన్

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ప్రముఖ సినీ దర్శకుడు నాగ్ అశ్విన్ దర్శించుకున్నారు. శనివారం వేకువజాము ఉదయం శ్రీవారి సుప్రభాత సేవలో కుటుంబ సభ్యులతో కలసి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగాఆలయ అధికారులు శ్రీ వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల నాగ్ అశ్విన్ దే మీడియాతో మాట్లాడుతూ శ్రీవారి దర్శనం చాలా అద్భుతంగా జరిగింద న్నారు. కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారిని దర్శించుకున్నట్లు తెలిపారు. ఫిల్మ్ ఇండస్ట్రీ బాగుండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు వెల్లడించారు. రాబోయే నెక్స్ట్ మూవీ కల్కి-2 అన్నారు. కల్కి-2 రావడానికి ఇంకా చాలా సమయం పడుతుందని చెప్పారు.







## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న

# మంత్రి నాదెండ్ల మనోహర్ కుటుంబం

తిరుమల, మేజర్ న్యూస్: తిరుమల శ్రీవారిని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కుటుంబ సమేతంగా శనివారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. శ్రీవారి దర్శనానంతరం రంగనాయక మండపం నందు మంత్రికి వేద పండితులు ఆశీర్వచనం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం వెంగమాంబ అన్నప్రసాద కాంప్లెక్స్ నందు కుటుంబ సభ్యులతో కలిసి సామాన్య భక్తుల వలె అందరితో కలిసి భోజనం చేసారు.

# బాబు జగజీవన్ రామ్‌కు ఎమ్మెల్యే ఘన నివాళి



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బైరాగాపట్టెడలోని జగజ్జీన్ రామ్ పార్క్ లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కలెక్టర్ వెంకటేశ్వర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మౌర్య, దళిత సంఘాల ప్రతినిధులు శనివారం ఉదయం నివాళు లు అర్పించారు. బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. జగజ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. కార్మిక చట్టాలు తీసుకురావడంలో బాబు జగజ్జీవన్ రామ్ చేసిన కృషి ఎనలేనిదని ఆయన తెలిపారు. దేశం కోసం పాటుపడిన గొప్ప నాయకుల్లో బాబు జగజ్జీవన్ రామ్ ఒకరని ఆయన కొని యాడారు. ఎస్సీ,ఎస్టీ, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి జగజ్జీవన్ రామ్ ఎనలేని కృషి చేశారన్నారు. సిఎం, డిప్యూటీ సిఎం లు ఎస్సీల అభివృద్ధికి కట్టుబడి 20వేల కోట్లతో సబ్ ప్లాన్ తీసుకొచ్చారని ఆయన చెప్పారు. బిసిల కోసం పలు పథకాలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని ఆయన తెలిపారు. పేదరికం లేని ఆంధ్రప్రదేశ్ కోసం పి-4 పథకాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని ఆయన చెప్పారు. సాంఘీక సంక్షేమ హాస్టల్స్ పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద పెట్టిందని కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. పేదరికంలో ఉన్న 20శాతం మందిని 10శాతం ధనికు లను అనుసంధానించే పి -4 కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని ఆయన చెప్పారు. అలాగే మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప నాయకులు బాబు జగజ్జీవన్ రామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ శాఖ ఈడి విక్రమ్ రెడ్డి, మాజీ మంత్రి పరసా రత్నం, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మ, ఎస్సీ, ఎస్టీ జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు వలమున్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, కార్పొరేటర్ ఎస్కే బాబు, పులిగోరు మురళీ, రాజా రెడ్డి, పాఠకం వెంకటేష్, ఆముదాల వెంకటేష్, బాబ్జీ, హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకోదండరామచంద్రస్వామి ఆలయంలో

# పాతికేళ్లుగా అన్నదానసేవలో ఆకుటుంబం

**- అన్నంపరబ్రహ్మ స్వరూపమన్నారు.పైగాఅన్ని దానాల కన్న అన్నదానం మహాఉత్కృష్టమైనది**

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని చావిడివీధిలో ప్రసిద్ధిగాంచిన శ్రీకోదండ రామచంద్రస్వామి ఆలయంలో ప్రతి ఏడాది నిర్వహిస్తున్న శ్రీరామనవమి శ్రీసీతారాముల కల్యాణోత్సవం సందర్భంగా శ్రీరామ భక్తులు గిరిజ విజయబాబు నాయుడు దంపతులు అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నారు. సత్యవేడు పట్టణం గాంధీ రోడ్లో నివసిస్తున్న గిరిజ విజయబాబునాయుడు దంపతులు గత పాతికేళ్ళు పైబడి శ్రీకోదండ రామచంద్రస్వామి ఆలయంలో అన్నదానం చేస్తున్నారు. ఈ ఆలయంలో ప్రతి ఏడాది శ్రీరామనవమి రోజున సీతారాముల కల్యాణోత్సవం పురస్కరించుకొని ఈ దంపతులు భక్తులందరికీ అన్నదానం చేస్తున్నారు. ఆలయంలో 1996 నుంచి అన్నదాన కార్యక్రమాన్ని వీరు నిర్విఘ్నంగా సాగిస్తున్నారు. ఈ ఆలయంలో ప్రతి ఏడాది సీతారాముల కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొంటున్న భక్తులందరికీ సొంత నిధులను వెచ్చించి వీరు అన్నదానం చేస్తున్నారు. దాదాపు 28 సంవత్సరాలు పాటు శ్రీకోదండరామచంద్రస్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం చేస్తూ సీతారాముల వారి సేవలో తరిస్తున్నారు. దీంతో ఆదివారం శ్రీసీతారాముల కల్యాణోత్సవ కార్యక్రమం ఆలయంలో కన్నుల పండుగ నిర్వహించడానికి ముస్తాబయింది. అరటి మామిడి తోరణాలతో అలంకరించారు. ఈ క్రమంలో రేపు మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నంలో సీతారాముల కల్యాణోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇది పూర్తికాగానే దాత గిరిజా విజయ్ బాబునాయుడు కుటుంబం ఆధ్వర్యంలో భక్తులందరికీ అన్నదానం జరగనుంది.





# జిల్లా ప్రజలకు శ్రీ రామనవమి శుభాకాంక్షలు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తెలుగు ప్రజలకు శ్రీరామ నవమి ఎంతో పవిత్రమైన పండుగ అని జిల్లా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ భక్తి శ్రద్ధలతో సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఇంచార్జి మంత్రి రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్య ప్రసాద్, జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్, జిల్లా ఎస్.పి వి.హర్ష వర్ధన్ రాజు, పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, ఎంఎల్‌ఏ లు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డి ఆర్ ఓ నరసింహులు తదితరులు తెలిపారు. శ్రీరామ నవమి పండుగను దేశవ్యాప్తంగా ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని, శ్రీరాముడు ధర్మానికి న్యాయానికి, పితృవాక్య పరిపాలనకు ప్రతీక అని, ఈ పండుగ మనకు ధర్మాన్ని ఆచరించాలని సందేశం ఇస్తుందని, ప్రశాంత వాతావరణంలో శ్రీరామ నవమి వేడుకలను సఖ్యతగా ప్రజలందరూ కుటుంబ సభ్యులతో అంగరంగ వైభవంగా జరుపుకోవాలని, ఆ భగవంతుని అనుగ్రహం వలన ఆయు ఆరోగ్య అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో విలసిల్లాలని వారు ఆకాంక్షించారు.

# ఘనంగా వండర్ కిడ్స్ ప్రీస్కూల్ వార్షికోత్సవ వేడుకలు




**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** నగరం లోని స్థానిక గంగనపల్లి సమీపంలో గల వండర్ కిడ్స్ ప్రీస్కూల్ మొదటి వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాఠశాల డైరెక్టర్ సారిక, అకాడమిక్ ఇన్చార్జి జయమేరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కరస్పాండెంట్ యశ్వంత్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ, సాంకేతిక దృక్పథంతో విద్యను అందించడం ద్వారా ఉజ్వలమైన భవిష్యత్తు అందించవచ్చు అని తెలియజేశారు. వండర్ కిడ్స్ ప్రీస్కూల్ నందు మూడు సంవత్సరాల వయస్సు నుండి ఏడు సంవత్సరాల వయసు కలిగిన విద్యార్థిని విద్యార్థులకు చక్కటి విద్యను అందిస్తూ ఉన్నత చదువుల్లో రాణించేలా విద్యా బోధన చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎల్కేజీ, యూకేజీ పూర్తి చేసిన విద్యార్థినీ విద్యార్థులకు కాన్విగేషన్ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# హజరత్ అమీర్ షావలి దర్గా గంధ మహోత్సవంలో న్యాయమూర్తులు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలోని హజరత్ అమీర్ షావలి దర్గాలో శనివారం నాయుడుపేట, సూళ్లూరుపేట కోర్టుల న్యాయమూర్తులు పి సంయుక్త, ఎస్ అనూషలు ప్రత్యేక ప్రార్థనలు జరుపుకు న్నారు. న్యాయమూర్తుల కుటుంబ సభ్యులను దర్గా కమిటీల సభ్యులు ముస్లిం సంప్రదాయ ప్రకారం శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ముజావర్లు దర్గాలో ప్రత్యేక ఫాతిహాలు జరిపి ఆశీర్వాదాలు అందించారు. అనంతరం భక్తులకు దర్గాలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# కల్ప వృక్ష వాహనంపై ఊరేగిన కోదండరామ స్వామి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో ఆవరణంలో శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా రెండవ రోజు శ్రీరామచంద్ర మూర్తి కల్పవృక్ష వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం ఆలయంలో సుప్రభాత సేవతో మేల్కొల్పి శుద్ధి తోమాల సేవ కొలువు పంచాంగ శ్రవణం, అర్చన మొదటి గంట కార్యక్రమాలు నిర్వహించి, ఉత్సవ మూర్తులకు పాలు పెరుగు తేనే హరిద్రవంతో కూడిన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తులకు వేద పండితులు మంత్రోచ్చా రణ నడుమ ఊంజల సేవ నిర్వహించారు. అనంతరం స్వామివారు తిరుచి వాహనంపై సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఊరేగింపు అనంతరం స్వామివారికి ఏకాంత సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ కుమార్, షరాబ్ రమేష్ బాబు, ప్రధాన అర్చకులు గోపాల చార్యులు, శబరి నాథ్ భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు.





# హెూం మంత్రికి స్వాగతం పలికిన టీడీపీ నేతలు

**రేణిగుంట మేజర్‌న్యూస్ :** శ్రీవారి దర్శనర్ధం కుటుంబ సమేతంగా రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత శనివారం విజయవాడ రైల్వే స్టేషన్ నుండి వందేమాతరం రైలు ప్రయాణం ద్వారా రేణిగుంట రైల్వేస్టేషన్ చేరుకున్నారు. వీరికి రేణిగుంట టిడిపి నేతలు క్లస్టర్ ఇంచార్జ్ పుష్పనాదం, మైనార్టీ నాయకులు నవాబ్, టిడిపి నాయకుడు సాగర్ హెూం మంత్రికి పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం హెూంమంత్రి అనంతరం రోడ్డు మార్గాన తిరుపతికి బయలుదేరి వెళ్లారు.

# గ్రామాల అభివృద్ధే చంద్రన్న తారకమత్రం

**-ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**

**- నాగలాపురం మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన**

**పిచ్చాటూరు మేజర్‌న్యూస్:** గ్రామాల అభివృద్ధే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తారక మంత్రమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శనివారం ఎమ్మెల్యే నాగలాపురం మండలం లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ, ప్రారంభోత్సవాలు చేశారు. ఉదయం 9 గంటలకు నాగలాపురం మండలం కాళంజేరి గ్రామానికి చేరుకొని ఉపాధి హామీ నిధులతో నిర్మించిన సిసి రోడ్డు ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో మండలంలోని అందరూ అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు షిరిడి సాయిబాబా జయంతి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** నేడు (ఆదివారం) మంగళం హౌసింగ్ కాలనీ వద్ద గల షిరిడి సాయిబాబా ఆలయం నందు "షిరిడి సాయి సత్సంగ్ సేవా సమాజ్" ఆధ్వర్యంలో బాబా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు బాబా సేవకుడు లేబూరి రత్నకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చంద్రగిరి శాసనసభ్యుడు పులివర్తి నాని, ఆయన సతీమణి పులివర్తి సుధా రెడ్డిలు హాజరవుతున్నారని అన్నారు. అదేవిధంగా జయంతి వేడుకలలో భాగంగా సాయంత్రం 6 గంటలకు ప్రముఖ సినీ గాయని వేద వ్యాస హరిప్రియచే..బాబా సంకీర్తనల కచేరి ఉంటుందని పేర్కొన్నారు. ఆలయానికి సంబంధించి.. అసంపూర్తిగా ఉన్నటువంటి పనులన్నింటినీ ఎమ్మెల్యే పులివర్తి నాని పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ బాబా జయంతి వేడుకలలో ఆలయ ధర్మకర్తలు బీమా అశోక్ కుమార్, మాసి కృష్ణమూర్తి పాల్గొంటారని రత్నకుమార్ వివరించారు.

## ఎస్వీయూలో బాబు జగ్జీజీవన్ రామ్‌కు నివాళులు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు శనివారం ఎస్వీయూలో ఘనంగా జరిగాయి. ఎస్వియు పరిపాలన భవనం ఎదుట ఆయన చిత్రపటానికి ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు,రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ కామర్స్ మేనేజ్మెంట్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య పీవీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

**జగ్జీవన్ రామ్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి : చీర్ల కిరణ్**



బాబు జగ్జీవన్ రామ్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చీర్ల కిరణ్ తెలిపారు. శనివారం బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని పురస్కరించుకుని అసోసియేషన్ నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీహరి చౌదరి,కోశాధికారి గుంటూరు రేఖ, డిప్యూటీ సెక్రటరీ ధరణి కుమార్,అంకయ్య పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజ్జీవన్ రావు వేడుకలు




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతదేశ స్వాతంత్ర సమర యోధులు సంఘసంస్కర్త, భారత ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రావు జయంతి సందర్భంగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి బాబూ అగ్రహారం మునిసిపల్ హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. అయన చిత్రపటం వద్ద భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పుష్పాలతో నివాళులు అర్పించారు. అయన బడుగు, బలహీన వర్గాల కోసం బాబు జగజ్జీవన్ రావు చేసిన కృషి గురించి గుర్తుకు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ చైర్మన్ అజారుద్దీన్, స్కౌట్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సోము వీర్రాజుతో కోలా ఆనంద్



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు మూడు రోజులు దేవాలయాలు సందర్శన నిమిత్తంలో భాగంగా శనివారం శ్రీవారిని దర్శించుకున్నారు. వారితో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు

**– మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి పార్లమెంట్ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామ నవమి సందర్భంగా ప్రతి ఒక్కరూ శ్రీసీతా రాములను దర్శించి, పూజించి, ప్రార్థించి నవమి పండుగ చేసుకోవాలని ప్రజలకు తెలిపారు.

## ఏడుగురు పేకాటరాయళ్ల అరెస్ట్

**పుంగనూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మాగాండ్లపల్లి పంచాయతీ మాగండ్లపల్లి ఏరియాలో శనివారం సాయంత్రం డి.ఎస్.పి ఆధ్వర్యంలో సి ఐ పర్యవేక్షణలో ఏడు మంది పేకాట రాయలను అరెస్టు చేసి వారి వద్ద ఉన్న20300 రూపాయలను సీజ్ చేయడం జరిగిందని ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ లోకేష్ తెలిపారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** మండలంలో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు కులసంఘాలు, ప్రజాసంఘాలు, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. రొంపి చెర్ల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత దేశ మాజీ ఉప ప్రధాని దివంగత రాజకీ య నేత డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి జరుపుకు న్నారు.



కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ జల్లు గిరిబాబు, చంద్, కె. నరేష్ వడ్డెర, కృష్ణయ్య, సీనియర్ సిటిజన్ ఆర్.రాజన్న తదితరులు పాల్గొన్నారు.

**బొమ్మయ్యగారి పల్లిలో:** బొమ్మయ్యగారి గ్రామపంచాయతీ లోని రైతు సేవ కేంద్రం ఎదురుగా మాదిగల అభివృద్ధి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎస్సై సుబ్బారెడ్డి చేతుల మీదుగా బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# బాబూ జగ్జీవన్ రామ్ సమతా వాది : ఎమ్మెల్యే విజయ శ్రీ




**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** భారత దేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది బాబూ జగ్జీవన్ రామ్, జీవితం చ రస్మరణీయం, ఆదర్శనీయమని సూళ్లూరుపేటనియోజక వర్గం శాశన సభ్యులు డా: ఎన్. విజయశ్రీ పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంఫ్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని పురస్కరించు కొని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆ మె మాట్లాడుతూ స్వర్గీయ భారత దేశ మాజీ ప్రధాని బాబూ జగ్జి వన్ రామ్, జీవితం దేశానికే ఆదర్శనీయమని అన్నారు. ఆలాంటి గొప్ప నాయుకుడు జయంతీని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర కార్యక్రమంగా జరుపుకోవాలని ఆదేశించడం తో ఈ రోజు ఆయన జయంతి ని జరుపు కోవడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి తిరు మూరు సుడిక ర్ రెడ్డి, సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్, తెలుగు యువత ఆపాధ్యక్షులు మాధవ నాయుడు,ఎ.జి కిషోర్, పేరుమాళ్ళు, కొక్కు శంకరయ్య, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రుయా హాస్పిటల్లో జగజ్జివన్ రామ్ జయంతి

**తిరుపతిరెవెన్యూ, మేజర్ న్యూస్:**



శ్రీ వెంకటేశ్వర రామ్ నారాయణ్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కార్యాలయం నందు భారతరత్న డాక్టర్ బాబు జగజీవన్ రావ్ 117వ జయంతి సందర్భంగా బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కీర్తించడము జరిగినది.. ఈ సందర్భంగా రుయా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవి ప్రభు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజీవన్ రావ్ స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. బీహార్లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చాడు. అతను బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖరన్ మెటర్నెట్ హాస్పిటల్స్ సూపరింటెండెంట్ డాక్టర్ పార్థసారధి రెడ్డి రుయా హాస్పటల్ సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ సుబ్బలక్ష్మి, రుయా హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ కనక నరసారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రమేష్ వివిధ విభాగాల అధిపతులు మరియు వైద్య ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీసీ ఆశీర్వాద్ మసాలాలు బ్రాండ్ ప్రచారకర్తగా నాని

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** ప్రముఖ సంస్థగా గుర్తింపు పొందిన ఐటిసి లిమిటెడ్ యొక్క ఆశీర్వాద్ మసాలాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించి తమ బ్రాండ్ అంబాసిడర్‌గా టాలీవుడ్ నేచురల్ స్టార్ నానిని ఎంచుకున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఈ బ్రాండ్ తన ప్రాంతీయ ప్రచారంలో భాగంగా "దమ్ముమీదే, స్టార్ మీరే" అంటూ కొత్త టెలివిజన్ వాణిజ్య ప్రకటన (టీవీసీ )ను ప్రారంభించింది. ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్ స్పైసెస్ బిజినెస్ హెడ్ పియూష్ మిశ్రా మాట్లాడుతూ జీవితాతీత ఆకర్షణకు చిరునామాగా నిలిచే నాని, ఆశీర్వాద్ మసాలాల యొక్క ప్రధాన విలువలైన ఆకర్షణీయమైన , శక్తివంతమైన , అద్భుతమైన రుచి , పూర్తి స్థాయి దమ్ము ను సంపూర్ణంగా ప్రతిబింబిస్తారన్నారు. తన నటనతో ప్రేక్షకులను నాని ఆకర్షించినట్లే, ఆశీర్వాద్ మసాలాలు ప్రతి వంటకాన్ని శక్తివంతమైన రంగు సాటిలేని రుచితో ఉన్నతీకరిస్తాయన్నారు.

## శ్రీరామనవమి సందర్భంగా సీతారాములకు విశేషపూజలు



**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** మండలంలోని శెట్టిపేట పంచాయతీ మేకల చిన్న పల్లెలో వెలసిన సీతారాములకు ఈ సంవత్సర ఉభయదారులు వెంకట్రాజు (గోపాల్ రాజు) కుటుంబం విశేష పూజలు నిర్వహించారు ఉదయం, సాయంకాలం ఆలయ ప్రధాన అర్చకులు చిన్ని స్వామి చాణిక్య ఆధ్వర్యంలో సీతారాములకు అలంకరణ గావించి భక్తులకు పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.



## అణగారిన వర్గాల ఆశాజ్యోతి జగజీవన్ రామ్

**- మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** అణగారిన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్అనిమాజీ ఎంపీ, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నెలవల సుబ్రమణ్యం కొనియాడారు. శనివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నెలవల సుబ్రమణ్యం మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలాలు అణగారిన వర్గాలకు అందేందుకు మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ విశేష కృషి చేశారని తెలిపారు. బిఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్‌లు లేకుంటే దేశంలో నిమ్నవర్గాల పరిస్థితి ఎంతో దయనీయంగా ఉండేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వారి ఆశయాలను కొనసాగిస్తూ సువర్ణ పాలన అందిస్తున్నారన్నారు. దళితు ఓట్లతో అధికారంలోకి వచ్చి ఐదేళ్ల పాటు వైసీపీ ప్రభుత్వం దళితులను మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పసల గంగా ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ దార అంకయ్య,మైలారి రాజశేఖర్, నాన బాల సుబ్బారావు, గూడూరు సుధీర్ రెడ్డి, నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, అవదానం సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ యాప్ నిర్వాహకుని సోదరుడు అరెస్టు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ మణికంఠ ఆదేశం పలమనేరు సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ ప్రభాకర్ సూచనలతో పలమనేరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి మోహన్ పెద్దపంజాణి పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 15/2025 కేసు లో బెట్టింగ్ యాప్ నిర్వాహకుడు పరారీలో ఉన్న చంద్రబాబుకు స్వయానా సోదరుడు పెద్దపంజాణి మండలం రాయలపేట గ్రామం, తాయారమ్మ వీధి లో కాపురం ఉండే ఏ3 ముద్దాయి కె లక్ష్మీనారాయణ అనే అశోక్ ను శనివారం పలమనేరు– చౌడేపల్లి రోడ్డు లోని చెన్నారెడ్డిపల్లి చెరువు మొరవ వద్ద అరెస్ట్ చేసి రిమాండుకు పంపించినట్లు పెద్దపంజాణి ఎస్ఐ ధనుంజయ రెడ్డి తెలిపారు. అరెస్టు చేసిన ముద్దాయి రాయలపేట గ్రామానికి చెందిన బెట్టింగ్ యాప్ నిర్వాహకుడు చంద్రబాబుకు స్వయానా సోదరుడని చంద్రబాబు భార్య రేవతి, తండ్రి నాగరాజు, అమ్మ సరసమ్మ, తమ్ముడు అశోక్ అనే లక్ష్మి నారాయణ, బాలాజీ, సుఖేష్, రాజేష్ మరియు స్నేహితుల యొక్క అకౌంట్ నెంబర్లు తీసుకొని వారి అకౌంట్ ల ద్వారా ప్రజలను మభ్యపెట్టి ఈ బెట్టింగ్ భూతంలోకి లాగుతున్నారని, చాలామంది యువకులు తెలిసి తెలియక వీళ్ళ యొక్క వేర్వేరు అకౌంట్లో డబ్బులు వేసి బెట్టింగ్లో పందెం కాసి ఆస్తులన్నీ కోల్పోయారన్నారు. ప్రజలందరూ అప్రమత్త మై బెట్టింగ్ యాప్ లకు సంబంధించి చంద్రబాబుకు గాని చంద్రబాబు వాళ్ళ ఐడీలకు ఎక్కడ కూడా బెట్టింగ్ ఆడద్దని పోలీసులు విజ్ఞప్తి చేశారు.ఎవరైనా యాప్ నందు వాళ్ల అకౌంట్లో డబ్బులు వేసినట్లయితే వారి పైన కూడా కేసు నమోదు చేస్తామని పోలీసులు ఈ సందర్భంగా హెచ్చరించారు.బెట్టింగ్ యాప్ లో అక్రమ ఆస్తులు కూడా సీజ్ చేసి ప్రభుత్వపరం చేస్తామన్నారు.బెట్టింగ్ యాప్ నిర్వహించే వారికి సహకరించే వారి పైన కూడా కేసు నమోదు చేసి అలాంటి వారిపై పీడీ యాక్ట్ కూడా నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

## ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** భారత మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని నగరపాలక కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, అధికారులు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేశారు.



ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక న్యాయం, సమసమాజ నిర్మాణం కోసం బాబు జగ్జీవన్ రామ్ ఎంతగానో పోరాడారని చెప్పారు. భారత స్వాతంత్ర పోరాటంలో ఆయన సేవలు వెలకట్టలేనివన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. లోకేష్, మేనేజర్ గోపాలకృష్ణ వర్మ, డీఈ రమణ, ఆర్వో ఉమామహేశ్వర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

## గొప్ప సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్



**వి.కోట, మేజర్‌న్యూస్:** గొప్ప సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు,రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాల కార్యాలయాలలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఈశ్వర్, పంచాయితీ సెక్రెటరీ శివశంకర్, భారతీయ అంబేడ్కర్ సేన ఉద్యమకారులు, వి.కోట మండల అన్నదాన సేవా సమితి అధ్యక్షుడు వేణు, ఐదవ వార్డ్ మెంబర్ కుమార్ రాజా, తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కుబేంద్రన్ అనారోగ్యంతో బాధపడుతూ ఈ నెల 1 వ తేదీ చనిపోయినారు. శనివారం నగరి డీఎస్పి సయ్యద్ మహమ్మద్ అజీజ్, సిఐ హనుమంతప్ప ఎస్సై రాజకుమార్‌లు స్వర్గస్తులైన కుబేంద్రన్ వాళ్ల కుటుంబాన్ని పరామర్శించి వారికి పోలీసు వారు అండగా ఉంటామని భరోసా ఇచ్చి ప్రస్తుతం తక్షణ సహాయంగా 20 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



## సైకిల్ దొంగలించిన ఇద్దరు మైనర్ బాలురులు



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి నాగలాపురం రోడ్డ యందు మురళీకృష్ణ లింక్ రోడ్డు లో మహేష్ స్టూడియో కుమారుడు శుక్రవారం సాయంత్రం 6.30ని" తన దుకాణం ఎదురుగా సైకిల్ పెట్టీ దుకాణంలో ఉండగా తన తండ్రి పనిచెప్పడంతో ఇంటికి వెళ్లి వచ్చిచూడగా సైకిల్ కనబడలేదు తన తండ్రికి చెప్పగా వెంటనే చుట్టుపక్కల అంతా వెతికి చూడగా లేకపోవడంతో, పక్కనే ఉన్న దుకాణంలో సి సి కెమరా చూడగా ఇద్దరూ మైనర్ బాలురు సైకిల్ దొంగలించినట్లు గుర్తించారు.

## పెద్దపంజాణిలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని శనివారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా జనరల్ సెక్రెటరీ సూరపాకం యువరాజు, ఎమ్మెస్పి పలమనేరు నియోజకవర్గ ఇన్చార్జ్ వెంకటాచలం మాట్లాడుతూ బాబు జగజీవన్ రామ్ దేశ స్వతంత్రం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేతని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డప్ప, ఎంపీడీవో బాలాజీ, శివాజీ, పలమనేరు నియోజక వర్గ వాల్మీకి సంఘ నాయకులు చెన్నమల్లప్ప, వాల్మీకి సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొర స్వామి, దళిత నాయకుడు ముత్తుకూరు మంజునాథ్, సుబ్రహ్మణ్యం, కృష్ణప్ప, జయప్ప, శాంతమ్మ, లక్ష్మమ్మ, వెంకటేష్, పాపన్న, రత్నప్ప, రామకృష్ణ, శివయ్య, చిన్నరెడ్డప్ప, గోవిందు, మురుగేష్, కృష్ణ కుమార్, ప్రదీప్, మహేష్, ప్రసాద్, నిరంజని, వెంకట్రామయ్య, సుశీల, గౌతమి తదితరులు పాల్గొన్నారు.



## సూర్య దినపత్రికపై స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండలం ఎం కృష్ణాపురం గ్రామంలో విద్యుత్ ట్రాన్సారం కాలి రైతులు విద్యుత్ శాఖ అధికారులు చుట్టూ తిరుగుతు మొరపెట్టుకున్న సూర్య దినపత్రికలో వార్త ప్రచురితం కావడంతో విద్యుత్ శాఖ అధికారులు రైతుకు విద్యుత్ ట్రాన్సారం ఏర్పాటు చేసి వ్యవసాయానికి నీరు ఇవ్వడంతో రైతు హర్షం తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ రామ్మూర్తి, సిబ్బంది సంఘటన స్థలం చేరుకొని విద్యుత్ ట్రాన్సారం ఏర్పాటు చేశారు.



## నామాల కాలువ దగ్గర అసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే కఠిన చర్యలు

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామచంద్రపురం మండలం నడవలూరు గ్రామ సమీపాన ఉన్న అతి పవిత్రమైన నామాల కాలవ పవిత్రతను కాపాడేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఎన్నో సంవత్సరాల క్రితం శ్రీవారు స్నానం చేసిన పవిత్ర స్థలం నామాల కాలువ సమీపంలో కొద్ది రోజుల క్రితం శ్రీవారి పాదాలు వెలుగులోకి రావడం పురాతన స్వామి వారి విగ్రహానికి శ్రీవారి పాదాలు అమర్చడంతో ఆ రోజు నుంచి స్వామివారికి అనునిత్యం పూజలు చేస్తూ నామాల కాలువకు రహదారిని ఏర్పాటుచేసిన నడవలూరు గ్రామస్తులు, కొద్దిరోజుల క్రితం నామాల కాలువలు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సందర్శించి, స్వామివారిని దర్శించుకున్నారు ఆ క్రమంలో నడవలూరు గ్రామస్తుల నామాల కాలువ అభివృద్ధితోపాటు, పవిత్ర ప్రదేశంలో అసాంఘిక కార్యకలాపాలు



జరుగుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదేశాలతో మండలం పోలీసులు శనివారం నామాల కాలవ ప్రదేశాలను తనిఖీలు చేశారు. తనిఖీల్లో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి యువత అధిక సంఖ్యలో వస్తూ మద్యం, ఇతర అసాంఘిక కార్యకలాపాలతో పట్టుబడవలతో వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇకపై ప్రతిరోజూ నామాల కాలవ ప్రదేశంలో ప్రతిరోజు తనిఖీలు ఉంటాయని, ఇక్కడికి వచ్చే భక్తులు భక్తి భావనతో రావాలని, ఇతర ఇతర కార్యకలాపాలకు ఇక్కడికి వచ్చినచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పరిసర ప్రాంతాల గ్రామాల వారు కూడా అసాంఘిక కార్యకలాపాలు ను నిషేధించాలని సూచించారు.




## వార్డు ప్లానింగ్ సెక్రటరీలకు ప్రమోషన్స్ కల్పించండి

**- డిటిసిపిని కోరిన సెక్రటరీలు**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యు లేజేషన్ సెక్రటరీలకు సీనియా రిటీ లిస్ట్ రూపొందించి ఉద్యోగో న్నతి కల్పించాలని టౌన్ ప్లానిం గ్ డైరెక్టర్ ఆర్. జే.విద్యుల్లత, అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసులును రాష్ట్ర వార్డు ప్లానింగ్ రెగ్యులేషన్ సెక్రటరీల అసోసియేషన్ నాయకులు కోరారు. శుక్రవారం రాత్రి నగరపాలక సంస్థ కార్యాలయంలో డిటిసిపిని రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పూర్ణచంద్ర సాయి, కో ఆర్డినేటర్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కలసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియారిటీ లిస్ట్ సిద్ధం చేసి ఉద్యోగోన్నతులు కల్పించాలన్నారు. నతి పత్రం అందించిన వారిలో కార్పొరేషన్ అధ్యక్షులు చల్లా గణేష్ కుమార్, లక్ష్మి ప్రియ, వెంకటేశ్వర్లు, ప్రేమచంద్, గోపీకృష్ణ, కవిత, యుగంధర్, అనిల్, హైదర్ అలీ తదితరులు ఉన్నారు.

## ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగల సహా ఐదుగురు అరెస్టు

**యాదమరి, మేజర్‌న్యూస్:** మండలం లోని వరుస చోరీలకు పాల్పడుతున్న అంతర రాష్ట్రానికి చెందిన ఇద్దరు దుండగులు సహా మొత్తం ఐదుగురిని అరెస్టు చేశా మని చిత్తూరు రూరల్ సిఐ శ్రీధర్ నాయుడు తెలిపారు.శనివారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశా లల్లో టీవీలు చోరీకి గూరయ్యిందని ఫిర్యాదులు అందాయన్నారు. అందు లో భాగంగా కొందరు అనుమానితులను విచారించగా కొట్టలం ఉన్నత పాఠశాలలో–01, యాదమరి ఉన్నత పాఠశాలలో -02, పచ్చాపూరు ఎంపీయుపి పాఠశాలలో–01 టీవీ, అదేవిధంగా చిత్తూరు తాలూకా స్టేషన్ పరిధిలోని తుమ్మిందపాళ్యం ఎంపీయూపీ పాఠశాలలో -03 టీవీ లను చోరీ చేసినట్లు గుర్తించామన్నారు. నిందితుల్లో మండలానికి చెందిన చక్రపాణి, దేవేంద్రన్ ,కార్తీక్ ,తమిళనాడు వరదారామికి చెందిన మురళీ ,సంతోష్‌ను అరెస్టు చేశామని, మరో నిందితుడు తాల్లమడుగుకు చెందిన దామోదర్ పరారీలో ఉన్నాడన్నారు. నిందితుల నుంచి రూ.5లక్షల విలువైన ఏడు టీవీలను, రూ.3 లక్షల విలువైన మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్ కు పంపామని చెప్పారు.



## గొప్ప సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్

**కుప్పం, మేజర్‌న్యూస్:** భారత తొలి దళిత ఉప ప్రధాన మంత్రి, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఈ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బి.సి.ఎన్ విద్యాసంస్థల చైర్మన్ బి.సి నాగరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ బాబుజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ అంట రానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహా నాయకుడన్నారు. ఈ సందర్భంగా ఆయన జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమములో కళా శాల ప్రిన్సిపాల్ డా . ఎస్. సుధాకరబాబు, వైస్ – ప్రిన్సిపాల్ డా.ఎస్ .భాస్కరన్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జె.మాధవన్ , కోఆర్డినేటర్ గంగాధరన్, పిఆర్ఓ ప్రవీణ్ కుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ వాలింటర్స్ పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డ్ చుట్టూ ఫెన్సింగ్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మం డలం బొమ్మేపల్లి పంచాయతీలోని డంపింగ్ యార్డ్ స్థలం ఆక్రమణకు గురికాకుండా చుట్టూ ఫినిషింగ్ వేసినట్లు బొమ్మేపల్లి సర్పంచ్ గోవిందయ్య తెలిపారు. చిత్తూరు డిపిఓ ఆదేశాల మేరకు డంపింగ్ యార్డ్ చుట్టూ జెసిబి ద్వారా పరిసరాలను శనివారం శుభ్రం చేయించారు. డంపింగ్ యార్డ్ ప్రధాన ద్వారం వద్ద గేటును ఏర్పాటు చేసి, తడి చెత్త, పొడి చెత్తను సేకరించి అందులో సేంద్రియ ఎరువులను తయారు చేయిస్తామని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాబు, పారిశుద్ధ్యపు కార్మికులు పాల్గొన్నారు.





## సమాజంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర

**- ఎమ్మెల్యే అమర్‌నాథ్‌రెడ్డి**

**పలమనేరు మేజర్‌న్యూస్:** సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులది కీలక పాత్ర అని ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని మదన పల్లి రోడ్డు లో గల ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో శనివారం పెద్దపంజాణి మండలం కొలత్తూరు ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు వీ.కే.నగేష్ పదవి విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రభుత్వాల ఏర్పాటులో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైందన్నారు.కూటమి ప్రభుత్వ ఏర్పాటులోనూ ఉపాధ్యాయులు చేసిన కృషిని ఆయన కొనియాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం అన్ని రకాల తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులకు ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వానికి విన్నవించి సహకరిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన నగేష్ ను సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నూతన విద్యా విధానంతో ఎదురవుతున్న సమస్యలపై పలువురు ఉపాధ్యాయులు ఆయనకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు గురురాజారావు, తులసినాథం నాయుడు,సోమచంద్రారెడ్డి,ప్రభాకర్ రెడ్డి, ప్రసన్న కుమార్ లతో పాటు టిడిపి నాయకులు సోమశేఖర్ గౌడ్, కుట్టి, గిరిబాబు ఖాజా, మదన్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు టీడీపీలో అసంతృప్తి సెగ

(మొదటిపేజీ తరువాయి)

తెలుగుదేశం పార్టీ తీరు మరోలా తయారయ్యింది. చిత్తూరు నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నాయకులు చేసిన అరాచకాలకు భయపడకుండా తెలుగుదేశం పార్టీలోనే ఉంటూ పార్టీ ఉనికిని కాపాడేందుకు కష్టపడ్డ తెలుగుదేశం పార్టీ నాయకులు కేవలం పదుల సంఖ్య లో మాత్రమే ఉన్నారు. మిగిలిన బడా నాయకులు వైకాపా అరాచకానికి భయపడి తమ ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని ఇతర రాష్ట్రాలకు పారిపోయి తలదాచుకున్నారు. కాగా 2024 ఎన్నికలు రావడంతో వైసిపి నాయకుల అరాచకానికి భయపడి తలదాచుకున్న నాయకులు చిత్తూరు నియోజకవర్గానికి సంబంధించి సీటును తమకే కేటాయించాలని తాము పార్టీ కోసం కష్టపడ్డామని అధిష్టానం వద్ద చెప్పుకున్న అధిష్టానం మాత్రం వారి తీరును దృష్టిలో ఉంచుకొని గత కొన్ని సంవత్సరాలుగా ఉమ్మడి జిల్లా పరిధిలోని పలు నియోజకవర్గాల్లో పార్టీ కోసం కష్టపడిన యువ నాయకుడు అయిన గురజాల జగన్మోహన్ ను ఎంపిక చేయడం జరిగింది. అధిష్టానం ఆయనను గెలిపించు కోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చింది అయితే పార్టీలోని కొంతమంది సీనియర్ నాయకులు తమకు సీటు రాకపోవడాన్ని జీర్ణించుకోలేక మరో వ్యక్తికి చిత్తూరు నియోజకవర్గ సీటును ఇవ్వడం ఓర్వలేకర పార్టీ విజయంలో కీలక పాత్రను పోషించలేకపోయారు. అయినా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన గురజాల చిత్తూరు నియోజకవర్గంలో అందరూ సీనియర్లను కలుపుకొని ఎన్నికల్లో ముందుకు సాగారు. అంతేకాకుండా ఆయన రాకతో తెలుగుదేశం పార్టీలో యువతలో నూతన ఉత్తేజం సంతరించుకోవడం ఆయనకు యువత చిత్తూరు నియోజకవర్గ పరిధిలో పార్టీ కోసం తీవ్రంగా కష్టపడి మంచి మెజారిటీతో గురజాల జగన్మోహన్ గెలిపించారు. ఆయన గెలుపులో ప్రధాన పాత్ర పోషించిన యువ నాయకులను ప్రోత్సహించవలసిన సీనియర్ నాయకులు ఎమ్మెల్యే గెలుపుకు తామే కారణమని నియోజకవర్గంలో ఆది నుండి పార్టీని తమ భుజస్కందాలపై మోస్తున్నామని చెప్పుకుంటూ పార్టీ అధిష్టానం వద్ద డబ్బాలు కొట్టుకుంటున్నారు. అంత సీనియర్ నాయకులుగా ఉండి పార్టీని గెలిపించామని చెప్పుకుంటున్న ఈ సీనియర్ నాయకులు చిత్తూరు నియోజకవర్గంలో గత ఎన్నికలకు ముందు వేసిన కమిటీని ఎందుకు మార్చలేకపోయారని కమిటీలో ఉన్నవారు గత ప్రభుత్వం అరాచకాలకు భయపడి పార్టీలు మారి ఆ పార్టీల్లో పదవులు కూడా అనుభవించి మరల ఈ పార్టీలో చేరేంతవరకు అదే కమిటీని ఎందుకు కొనసాగిస్తున్నారో చెప్పాలని పార్టీ కోసం నిజాయితీగా పనిచేసిన యువ నాయకులు ప్రశ్నిస్తున్నారు. సీనియర్లుగా చెప్పుకుంటూ తరతరాలుగా ఇదే పార్టీలో ఊసరవల్లి లాగా మారిన ఆ సీనియర్లు పార్టీ కార్యక్రమాలనుండి తప్పుకుని పార్టీ కోసం కష్టపడుతున్న వారికి అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే వద్ద మొరపెట్టుకున్నట్లు తెలుస్తోంది. అయితే అధిష్టానం మాత్రం ఎవరు పార్టీ కోసం కష్టపడ్డారు వారికి మాత్రమే పార్టీలో సముచిత న్యాయం ఉంటుందని చిత్తూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగర వేసిన శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ ఎవరి పేరు సిఫార్సు చేస్తారో వారికే పదవులు ఉంటుందని చెబుతోంది. అయితే నియోజకవర్గంలో సీనియర్ నాయకులుగా చెప్పుకొస్తున్న వారు ఏకతాటిపై రాకుండా ఎవరికివారు నియోజకవర్గంలో తాము అనుకున్న పనులు తామే చేసుకోబోతున్నారు. గతంలో వైసిపి అరాచకాలకు భయపడి ఇతర రాష్ట్రాలకు పారిపోయిన సెకండ్ కేడర్ పార్టీ నాయకులు చిత్తూరు నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలకు ఆజ్యం పోస్తున్నారని ఆరోపణలు కూడా గుప్పుమంటున్నాయి. చిత్తూర్ రూరల్ మండలానికి చెందిన ఓ నాయకుడైతే కానీ పార్టీ సీనియర్ నని తాను చెప్పిందే రూరల్ మండలాలలో ప్రతి పని జరగాలని ఎమ్మెల్యేలు ఎవరు ఉంటే నాకేంటి అని హూకూం జారీ చేస్తూ పార్టీకి పరువు తీస్తున్నారని కూడా గుసగుసలు. ఇది ఇలా ఉండగా పార్టీ కోసం కష్టపడిన యువత మాత్రం కష్టపడే వారికి పార్టీలో కన్నీళ్లు పార్టీ కోసం ఏ మాత్రం కష్టపడకుండా పేరుకు మాత్రమే నాయకులుగా చలామణి అవుతున్న వారికి పన్నీరు లా అన్ని పనులు జరుగుతున్నాయని తమకు పార్టీలో ఎలాంటి న్యాయం జరగడం లేదని వాపోతున్నారు.

అలాగే చిత్తూరు నియోజకవర్గంలో త్వరలో పార్టీ తరఫున ఏర్పాటు చేయనున్న నూతన కమిటీలో పార్టీ కోసం పార్టీ అభ్యర్థి కోసం ఈ ఎన్నికల్లో ఎవరైతే కష్టపడ్డారో వారికి ప్రాధాన్యతను ఇవ్వడంతోపాటు పార్టీ పదవులను ఇవ్వాలని లేనిపక్షంలో అవసరమైతే సీనియర్ల తీరుకు నిరసనగా అధిష్టానాన్ని కలిసి తమ గోడును వినిపించేందుకు సిద్ధమయ్యారు. కాగా చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ మాత్రం చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని 50 డివిజన్లో తో పాటు గుడిపాల, చిత్తూరు రూరల్ మండలాల్లోపార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించి అలాగే తన విజయానికి కృషిచేసిన పార్టీ కార్యకర్తల నుండి సెకండ్ కేడర్ నాయకుల వరకు ఓ జాబితాను తయారుచేసి ఆ జాబితా మేరకు నూతన కమిటీని వేసేందుకు అధిష్టానం వద్ద సిఫార్సు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే నిత్యం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకెళుతున్న నాయకులు ఎవరు ఇతర రాష్ట్రాల్లో తిష్ట వేసి అప్పుడప్పుడు తమ డివిజన్లో మండలాల్లో తలచూపించే నాయకులు ఎవరో అనే లిస్టును కూడా అధిష్టానానికి పంపనున్నట్లు తెలియ వచ్చింది.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

**ఎస్సీ, ఎస్టీ కాలనిలలో వంద శాతం మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు చేపడతాం**

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** అణగారిన వర్గాల ఆశాజ్యోతి ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక డాక్టర్ బిఆర్ భవనంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సమావేశం హాల్ నందు చిత్తూరు నగర పాలక సంస్థ మేయర్, ఆముదా, చూడ చెర పర్సన్ కటారి హేమలత, డిఆర్ఓ మోహన్ కుమార్, సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి జి.చిన్నయ్య, ఆర్డీఓ శ్రీనివాసులులతో కలసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సాంఘిక సంక్షేమ శాఖ చిత్తూరు జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన భారత దేశం మాజీ ఉప ప్రధాని, సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ సి,ఎస్టీ గ్రామాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు వంద శాతం కల్పించడం జరుగుతుందని తెలిపారు. కులాలు, మతలు, ప్రాంతాల వర్గాల మధ్య విభేదాలకు తావు లేకుండా మార్పు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అందరు సహకరించు కోవలన్నారు. ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశం సమాజంలో అన్ని వర్గాలు సమాన మేనని, కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విభేదాల వల్ల ఏమి లాభం ఉండదన్నారు. గ్రామాల అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు కలసి మెలసి ఉన్నపుడే సమాజం అన్ని విధాలుగా ఆర్థికంగా అబివృద్ధి చెందుతుంద న్నారు. అందరు విభేదాలు మాని మార్పు చెందడానికి ప్రయత్నం చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నారని వారి ఆశయాలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ నుండి గ్రామస్థాయి విఆర్ఓ వరకు కృత నిశ్చయంతో పని చేసి అన్ని వర్గాల ప్రజలు అబివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఎస్ సి,ఎస్టీ కాలనిలలో సిసి రోడ్లు, డ్రైనేజి, బిటి రోడ్లు, తాగునీరు, అంగన్వాడీ కేంద్రాల, స్కూల్ నందు ఆట స్థలాలు అబివృద్ధి వంద శాతం చేపట్టడం జరుగుతుందన్నారు. డి.వియంసి సభ్యులు, ఎస్సీ, ఎస్టీ నాయకులు అందరు ఎస్ సి,ఎస్టీ కాలనిలలో పర్యటించి ఎస్‌సి, ఎస్టీ ప్రజల సమస్యలను జిల్లా అధికారులు దృష్టికి తీసుకొచ్చి పరిష్కరం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మేయర్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్‌ని ఆదర్శంగా తీసుకొని ఎస్ సి,ఎస్టీ సమాజంలో ఆర్థికంగా అబివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో చూడ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి చెందడానికి చర్యలు తీసుకుంటున్నారని, ప్రభుత్వం అందజేసి సంక్షేమ పథకాలు ఉపయోగించుకొని ఆర్థికంగా అబివృద్ధి చెందాలన్నారు. పిల్లలను చదివించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివియంసి, సభ్యులు, దళిత, గిరిజన సంఘాల నాయకులు బాబు జగ్జీవన్ గారు దేశానికి,బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలు కొనియాడారు. అంతకు ముందు గంగినేని చెరువు నందు ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి అనంతరం అక్కడ నుండి ర్యాలీగా అంబేద్కర్ భవనం వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొని అంబేద్కర్ భవనం వరకు రావడంతో దళిత,గిరిజన నాయకులు చాలా సంతోషించారు. ఇప్పటి వరకు జిల్లా చరిత్ర లో జిల్లా కలెక్టర్ గంగినేని చెరువు నుండి దళిత గిరిజన నాయకులతో కలసి అంబేద్కర్ భవనం వరకు ర్యాలీగా రావడంతో మా అందరికి చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహులు,, మాల కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, డి వి యం సి సభ్యులు, రాజా కుమార్, ధనశేఖర్,శంకర్, రవి, ధనలక్ష్మి, విజయభాస్కర్, మునస్వామి, దళిత, గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కడప ఫారెస్ట్ డివిజన్‌లో ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

**8 ఎర్రచందనం దుంగలు, రెండు మోటారు సైకిళ్లు స్వాధీనం**

**పారిపోతుండగా వెంబడించి పట్టుకున్న టాస్క్ ఫోర్సు పోలీసులు**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** కడప ఫారెస్టు డివిజన్ ప్రొద్దుటూరు రేంజిలో ఇద్దరు ఎర్ర చందన స్మగ్లర్లను అరెస్టు చేయడంతో పాటు, వారి నుంచి 8ఎర్రచందనం దుంగలు, రెండు మోటారు సైకిళ్లను టాస్క్‌ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆర్ఎస్ఎఎస్టీఎఫ్ చీఫ్ ఎల్.సుబ్బరాయుడు ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ జి.బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో కడప సబ్ కంట్రోల్ ఆర్ఐ చిరంజీవులుకు చెందిన ఆర్ఎస్ఐ పీ. నరేష్ టీమ్, స్థానిక పత్తూరు ఎఫ్బీఓ లింగా నాయక్‌తో కలసి ఆ ప్రాంతంలోని తెలుగు గంగ కెనాల్ నుంచి ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేసుకుంటు వెళ్లారు. కడప జిల్లా ఖాజీపేట మండలం, ప్రొద్దు టూరు రేంజిలోని పత్తూరు ఫారెస్టు బీటు పరిధిలోని కేసీ కెనాల్ వద్దకు చేరుకోగా ఇద్దరు వ్యక్తులు మోటారు సైకిళ్లపై నిలబడి కనిపించారు. వారిని సమీపించ డంతో, వారు టాస్క్ ఫోర్సు సిబ్బందిని చూసి మోటారు సైకిళ్లను వదిలి పారిపో సాగారు. వారిని వెంబడించిన టాస్క్ ఫోర్సు సిబ్బంది వారిని పట్టుకోగలిగారు. ఆ చుట్టుపక్కల పరిశీలించగా, ఒక చోట ఎర్రచందనం దుంగలను డంప్ చేసి ఉంది. అక్కడ 8 ఎర్రచందనం దుంగలు ఉండగా, వాటితో పాటు మోటారు సైకిళ్ల ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని కడప జిల్లాకు చెందిన వారుగా గుర్తించారు. వారిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్‌కు తరలించగా, డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి వారిని విచారిం చారు. ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించిన వైద్య విద్యార్థులు



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఎస్ వి వైద్య కళాశాలలో అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ పి ఏ చంద్రశేఖరన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి ని. వైద్య విద్యార్థులు, మరియు పారామెడికల్ విద్యార్థుల ద్వారా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన జీవితం, కృషి సమాజంలోని వెనుకబడిన వర్గాల వారికి స్ఫూర్తిదాయకం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు గొప్ప సంఘసంస్కర్త, మానవతావాది, ఆదర్శప్రాయుడుగా భారత దేశంలో ప్రియమైన నాయకుడుగా బాబు జగ్జీవన్ రాం దేశానికి ఎనలేని సేవలు అందించారు. ఏకధాటిగా 30 సంవత్సరాల పాటు భారత ప్రభుత్వ కేబినెట్ మంత్రిగా పనిచేసిన ఘనత అయన సొంతమన్నారు. 1971 భారత పాకిస్తాన్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రి గా సమర్థవంతంగా పనిచేసిన బాబు జగ్జీవన్ రామ్, భారత దేశానికి చేసిన సేవలను కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ పేరొందిన స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త. బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుండి వచ్చారు. భారత పార్లమెంట్ లో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా భారత ఉప ప్రధాని గా కూడా వ్యవహరించారు. ఒక సామాన్య పేద దళిత కుటుంబంలో జన్మించి, అంచెలంచెలుగా అత్యున్నత స్థానానికి చేరుకున్న వారు బాబు జగ్జీవన్ రామ్. భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని, దేశ స్వాతంత్ర్యం కోసం పాటుపడ్డారు. ప్రజా నాయకుడిగా పేరు పొందారు. సుదీర్ఘకాలం పాటు పార్లమెంట్ సభ్యులుగా ఉండి, ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చాడు. రాజనీతిజ్ఞుడు, పరిపాలన దక్షుడు పేరొందినారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ డీఎస్ఎన్ మూర్తి, డాక్టర్ సునీత, వివిధ విభాగ అధిపతులు, వైద్య విద్యార్థులు, పారామెడికల్ విద్యార్థులు, వైద్య సిబ్బంది, ఫిజికల్ డైరెక్టర్ శరవనన్, సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బంది, ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా కార్యకర్తలకు అండగా ఉంటా

**గుడిపాల, మేజర్న్యూస్:** వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటానని చిత్తూరు నియోజకవర్గ వైఎస్ ఆర్సిపి సమన్వయకర్త విజయానంద రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని 197 రామాపురంకి చెందిన పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక సర్పంచ్ అయినా



జనార్ధన్ కు ఇటీవల ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో ఆయను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య, క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విజయానంద రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు అధైర్య పడద్దని వారికి పార్టీ అండదండలు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. గుడిపాల మండల,చిత్తూరు నగర అధ్యక్షులు ప్రకాష్,శ్రీధర్, దిలీప్ కుమార్,ప్రేమ్ కుమార్, వినాయకం రాజా, రాహుల్ మండల వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ చంద్రప్ప జన్మదినం వేడుకలు



**తొట్టంబేడు, మేజర్న్యూస్:** మండలం లోని అమ్మ అనాధ మహిళా వృద్ధాశ్రమం నందు బిజెపితిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప జన్మదినం వేడుకలు అమ్మ అనాధ మహిళ వృద్ధాశ్రమంలో చంద్రప్ప పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశ్రమ వ్యవస్థాపకురాలు భూలక్ష్మిని చంద్రప్ప వారి సతీమణి కళ్యాణి దుస్సాలువతో సత్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ నగర్ కాలనీ పోలింగ్ బూత్ అధ్యక్షులు అరుణ, ప్రియాంక, బిజెపి నాయకులు గుత్తి త్యాగరాజు, రామానుజులు, తదితరులు పాల్గొన్నారు.





## దళిత జనోద్ధారకుడు బాబు జగ్జీవన్ రామ్

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** బాబు జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహా నాయకుడని ఆయన స్ఫూర్తితో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కంకణ బద్ధులై పని చేయాలని తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు పిలుపునిచ్చారు. శనివారం బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని తిరుపతిలోని కేశవాయనగుంటలో ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి పూలదండలు వేసి అంజలి ఘటించారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో 1908 ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ పుట్టారని తెలిపారు. 1936-1986 మధ్య 50 సంవత్సరాల పాటు నిరంతరాయంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యుడిగా కొనసాగి ప్రపంచ రికార్డు సాధించారని తెలియజేశారు. దళిత నాయకులలో ఒకరైన రామ్ 1971లో భారత-పాకిస్తాన్ యుద్ధ సమయంలో భారత రక్షణ మంత్రిగా పనిచేశారని,1935 అక్టోబర్ 19న దళితులకు ఓటు హక్కు కోసం హమ్మండ్ కమిషన్ ముందు వాదనలు వినిపించారని అన్నారు. బ్రిటిష్? అధికారులపై అసమ్మతి చర్యలతో 1940లో అరెస్టై జైలు శిక్ష అనుభవించారని తెలిపారు. రాజ్యాంగ సభలో సభ్యుడిగా ఆయన పాత్ర ఎనలేనిదని దళితుల సామాజిక, రాజకీయ హక్కుల కోసం ఆయన వాదించారన్నారు. 1946లో జవహర్ లాల్ నెహ్రూ ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వ కేబినెట్?లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారని వివరించారు. ఆ మహానేత జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్, ఎస్ టి సెల్ జిల్లా అధ్యక్షుడు జ్యోతిశ్వర్ నాయక్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తలారి గోపి, కార్యదర్శి చెంగల్ రాయులు, ఉపాధ్యక్షుడు గొడుగు చింతల గోపి, సీనియర్ నాయకులు వెంకటరామయ్య, యూత్ కాంగ్రెస్ నాయకుడు శ్రావణ్, ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ కన్వీనర్ బోయిన నరేంద్రబాబు, ధన, ఉమామహేశ్వర్, తనూజ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ అంబాసిడర్లకు పెండింగ్లో ఉన్న 25 నెలల జీతాలు ఇవ్వాలి

**నగరి, మేజర్న్యూస్:** జిల్లా గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటీయూసీ అనుబంధం) జిల్లా సమితి సమావేశం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజేంద్ర అధ్యక్షతన జరిగింది., ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ,గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గోవింద స్వామి మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు పెండింగ్లో జీతాలు ఉన్నాయని సంవత్సరాల తరబడి పోరాటం చేస్తున్న ఈ ప్రభుత్వాల్లో కదలిక లేదు ఇప్పటికైనా పెండింగ్లో ఉన్న 29 నెలల జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము జిల్లావ్యాప్తంగా పండించి నిలిపేసిన పంచాయితీల్లో కార్మికులను వారిని తిరిగి పనిలో పెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము అదే విధంగా సర్పంచ్ల అకౌంట్లో జీతాలు వేసి కార్మికులకు చెల్లించడం లేదు కావున ప్రభుత్వము గతంలో లాగా స్వచ్ఛభారత్ స్కీం ద్వారానే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 680 ప్రకారం 10000 రూపాయలు ఇస్తామని చెప్పి సంవత్సరాలు అవుతున్న కనీసం అధికారులు ప్రభుత్వ దానిపైన స్పందించడం లేదు వెంటనే పదివేల రూపాయలు అమలు పరచాలని లేనిపక్షంలో పెండింగ్ జీతాల కోసం



ఉద్యోగ భద్రత కోసం జీవో ప్రకారం 10000 వేతనాల కోసం భవిష్యత్తు పోరాటాలనానికి కార్మిక వర్గ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీలో ఇచ్చినటువంటి బ్యాటరీ వెహికల్స్ సైకిల్ లు రిపేర్ లో ఉన్నాయి వాటన్నిటిని కూడా రిపేర్ చేసి కార్మికులకు పంచాయతీ ద్వారా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గోవింద స్వామి జిల్లా అధ్యక్షులు ఎస్ రాజేంద్రన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అన్నదొరై, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూర్ణ ఉపాధ్యక్షులు ఇసాక్ మనీ సహాయ కార్యదర్శులు దేశప్ప ఆర్పదం నాయకులు మునివేలు అర్జున్ సహాయం రాజాలు పాల్గొన్నారు.

## ఘనంగా "స్ప్రింగ్ డేల్" పాఠశాల 17వ వార్షికోత్సవం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** స్థానిక కరకంబాడి రోడ్డులోని స్ప్రింగ్ డేల్ పబ్లిక్ పాఠశాల 17వ వార్షికోత్సవాలు శనివారం స్థానిక తుడ ఆఫీస్ పక్కనున్న "కచ్చపి కళామందిరం"లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. చిట్టి పొట్టి చిన్నారుల చిట్టి చిట్టి డాన్సులు విశేషంగా ప్రతి ఒక్కరిని ఆకర్షించాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ప్రతి ఒక్క అంశం ఒక ప్రత్యేకతను చాటుకుంది. తండ్రికి పిల్లల పట్ల ఉన్న బాధ్యతను వారిలో ఆత్మవిశ్వాసాన్ని ఎలా పెంచాలన్న విషయాన్ని బోధిస్తున్నట్టుగా, అలాగే పిల్లల పట్ల అమ్మ చూపే ఆప్యాయత, అనురాగంతో పాటు చిన్నారి వ్యోమగాములుగా అంతరిక్ష యాత్ర చేశారు. చదువుల తల్లి సరస్వతీ దేవిని వారి నృత్య రీతుల ద్వారా ప్రత్యక్షం చేశారు. భారతీయత కుటుంబ నేపథ్యాన్ని కలిగినదని చెప్తూ అవ్వ తాతల పట్ల ఎలా మెలగాలో చూపించారు, అలాగే దేశభక్తిని నర నరాల్లో నింపుకున్న వీరోచిత పాత్రలను పోషించారు. రామ భక్త హనుమాన్ పాటతో రాముని పట్ల హనుమంతుడు చూపించే భక్తిని ప్రదర్శిస్తూ శ్రీరామ నవమి వేడుకలను నిర్వహించారు. ముఖ్యంగా మరాఠా వీరుడు మొగలు సామ్రాజ్యాన్ని వనికించిన ధీరుడు వీర మరాఠా శంభాజి మహారాజ్ నేపథ్యంలో చేసిన నిత్య విన్యాసం ప్రేక్షకులందరికీ కట్టిపడేసింది. అంతేకాకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వికసిత్ భారతం శీర్షికన భారతదేశం ప్రస్తుత కాలంలో ఎలాంటి లక్ష్యాలను సాధిస్తున్నదో కళ్ళకు కట్టినట్టు చూపించారు. ముఖ్యంగా సమస్యలు ఎదురైనప్పుడు వాటిని ఎలా ఎదుర్కొని ముందడుగు వేయాలో మనల్ని మనం ఎలా నిరూపించుకోవాలో తెలియజేస్తూ ముందడుగు వేయి వదిలిపెట్టద్దు అన్న శీర్షికన చేసిన నృత్యం అందరిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా ఉంది అంతేకాకుండా గత మూడు సంవత్సరాల ఎస్ ఎస్ సి లో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులను ప్రత్యేకంగా సన్మానించారు. అలాగే స్ప్రింగ్ డేల్ పాఠశాలలో చదివి వారి జీవితంలో అత్యున్నత స్థాయిలో, రంగంలో తమను తాము నిరూపించుకుంటున్న విద్యార్థులను ఆహ్వానించి సముచితరీతిన సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల అధినేత కేఎస్.వాసు మాట్లాడుతూ విద్యార్థులలో సాంస్కృతిక అంశాల పట్ల ఆసక్తిని కనబరిచేలా ప్రోత్సహించడం మా పాఠశాల ప్రత్యేకత అని తెలియజేశారు.ప్రధానంగా పాఠశాల పూర్వ విద్యార్థులు ఉన్నతమైన స్థాయికి ఎదగడం పాఠశాలకు గర్వకారణమని,వారిని ఆహ్వానించి సన్మానించడం చాలా సంతోషదాయకమని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె.ఆర్ అనురాధ గోపాల్,ఏవో చంద్రశేఖర్,పీఆర్వో సాంబశివారెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ చైతన్య విద్యా సంస్థల జోనల్ స్పోర్ట్స్ మీట్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** శనివారం తిరుపతి సమీపంలోని తుమ్మల గుంట క్రీడా మైదానంలో డాక్టర్ బి.ఎస్.రావు మెమోరియల్ జోనల్ స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్వి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ భూపతి నాయుడు,ఎస్పీ ఎం ఆర్ చైర్ పర్సన్ డాక్టర్ సరహ్ సరోజినీ, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుబ్బిరామిరెడ్డి విచ్చేశారు.ఈ సందర్భంగా రిజిస్టర్ భూపతి నాయుడు మాట్లాడుతూ ఒత్తిడితో కూరుకుపోయిన విద్యా విధానంలో శనివారం



జరిగిన శ్రీ చైతన్య క్రీడా కార్యక్రమాన్ని నుంచి సరికొత్త విధానంతో 1500 మంది విద్యార్థులచే క్రీడా మైదానంలో ఉల్లాసంగా అట్టహాసంగా క్రీడా కార్యక్రమాలు నెలకొల్పడం మంచి తరుణం అని అన్నారు.ఇలాంటి కార్యక్రమాలను పిల్లలకు నేర్పుతూ ర్యాంకులే కాదు క్రీడల్లో కూడా రాష్ట్రానికి వెన్నెముకగా ఉండాలని కొనియాడారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నటువంటి శ్రీ చైతన్య యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు.అదేవిధంగా తిరుపతి జోన్ ఏజీఎం సురేష్ మాట్లాడుతూ..ఈ కార్యక్రమాన్ని మున్ముందు కూడా ఉన్నతమైన స్థానానికి తీసుకువెళ్తామని అందరి సమక్షంలో పిల్లలందరినకీ అభినందనలు తెలియజేస్తూ,ఇదే స్ఫూర్తితో ప్రతి సంవత్సరం కూడా డాక్టర్ బిఎస్.రావు మెమోరియల్ జోనల్ స్పోర్ట్స్ కొనసాగిస్తామని ఇంతకు పదింతలు గొప్పగా చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కు చెందిన అన్ని బ్రాంచీల ప్రిన్సిపాల్స్,ఇన్చార్జిలు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## బాబూ జగ్జీవన్ రామ్ సేవలు ఎనలేనవి

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** భారత దేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది బాబూ స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ జీవితం చిరస్మరణీయం, ఆదర్శనీయమని దళిత నాయకులు తాళ్లపాక దేవరాజులు అన్నారు ఈ సందర్భంగా శనివారం ఉదయం స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతి సందర్భంగా తిరుపతి పట్టణంలోని బైరాగి పట్టెడ నందు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ఆయన సేవలు కొనియాడారు.



## శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో శ్రీరామ నవమి వేడుకలు

– బిజెపి నేత డా చంద్రప్ప



**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్:** పట్టణం లో ముత్యాలమ్మ గుడి వీధి శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శ్రీరామ నవమి వేడు కలు కమిటీ మెంబర్లు ఆధ్వర్యంలో ప్రధాన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయురాలు విద్యార్థిని విద్యార్థుల నడుమ సాంప్రదాయబద్ధంగా జరిగాయి. శ్రీరాముని చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప పాల్గొని తన జన్మదినం సందర్భంగా చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు, అనంతరం సరస్వతి శిశు మందిర్ అధ్యాపక బృందం, ముఖ్య అతిథులు మర్యాద పూర్వకంగా చంద్రప్పని దృశ్యాలువతో సత్కరించి శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాపీఠం జ్ఞాపికను అందజేసి జన్మదినం శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాబు జగజ్జీవన్ రావ్ 117వ జయంతి వేడుకలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** బాబు జగజీవన్ రామ్ 117 వ జయంతిని పురస్కరించుకుని ఆయనకు నా హృదయపూర్వక నివాళులు. సామాజిక సమానత్వానికి, దళితుల హక్కుల సాధన కోసం ఆయన చేసిన పోరాటం భారతదేశ చరిత్రలో చిరస్మరణీయం. ఆయన అజేయ నాయకత్వం, ప్రజల పట్ల ఉన్న నిబద్ధత, దేశాభివృద్ధిలో చేసిన కృషి ప్రతి ఒక్కరికి ఆదర్శం. మనమంతా ఆయన కలలు కనిన సమానత్వసమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని. గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు మరియు రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్ అన్నారు.

## ఎమ్మెల్యే పెద్దిరెడ్డిని పరామర్శించిన నూకతోటి రాజేష్

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డికి ఇటీవల చేతికి గాయాలైన విషయం తెలిసిందే ఈ మేరకు ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటిలో విశ్రాంతి తీసుకుం టున్నారు. ఇది తెలుసుకున్న సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ కలిసి నాగలాపురం మండల నేతలు తిరుపతిలోని ఆయన స్వగృహానికి చేరుకుని కలిసి త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకొని ప్రజా సేవలో అంకితం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక సంఘ అధ్యక్షులు బీరేంద్ర వర్మ, సీనియర్ నేత భాను ప్రకాష్ రెడ్డి, నాగలాపురం మండల పార్టీ అధ్యక్షులు అపరంజిరాజు, సరంచ్ చిన్నదొరై సుధా, జెసిఎస్ కన్వీనర్ మోహన్ మొదలియార్, స్కూల్ చైర్మెన్ ధనరాజ్ పాల్గొన్నారు.



## ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

**కుప్పం, మేజర్ న్యూస్:** అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని కుప్పం మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాసరావు కమిషనర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్తని బాబు జగ్జీవన్‌రామ్‌ను కొనియాడారు. కుల రహిత సమాజం కోసం కృషిచేసిన మహనీయుడు బాబు జగ్జీవన్‌రామ్ అన్నారు. అన్ని వర్గాల సమానత్వాన్ని చాటి చెప్పిన జగ్జీవన్‌రామ్‌ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. భారత ప్రభుత్వం కేబినేట్‌లో సుదీర్ఘకాలంగా మంత్రిగా, ఉప ప్రధానిగా సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ దాము, కౌన్సిలర్లు సోమ శేఖర్, సురేష్ కుమార్, ఎమ్. ఆర్. సురేష్, సెల్వం, కస్తూరి వేలు, జనసేనా నరేష్, బిజెపి శివశంకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## జగజ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడు

**చౌడేపల్లిరూరల్ మేజర్ న్యూస్:** దివంగత భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ పలువురు కొనియాడారు. శనివారం బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా చౌడేపల్లి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ హాస్టల్ అధికారులు సురేష్ రెడ్డి దీపారాణి ఘనంగా నివాళులు అర్పించారు పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు అదే విధంగా చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు అంబేద్కర్ భవన్ బ్యాంకు రెడ్డప్ప సిపిఎం నాయకుడు డాక్టర్ చంద్ర బస్టాండ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన మూట్ కోర్టు పోటీలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్థానిక డాక్టర్ అంబేద్కర్ లా కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న ఎల్ ఎల్ బి విద్యార్థులకు గత మూడు రోజులుగా కళాశాలలో జరుగుతున్న మూట్ కోర్టు పోటీలు శనివారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ఫ్యామిలీ కోర్ట్ కమ్ అదనపు జిల్లా న్యాయమూర్తి జి రాంగోపాల్ హాజరై మాట్లాడుతూ వర్తమాన న్యాయ విద్యార్థులకు ఇలాంటి మూట్ కోర్టులు అవసరమన్నారు. న్యాయ వాద నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు మూట్ కోర్టు సరైన వేదికగా ఆయన పేర్కొన్నారు. ఈ పోటీలలో సుమారు 36జట్లు పాల్గొనగా సాయికృష్ణ,కౌశిక్, యశ్వంత్ కుమార్‌రెడ్డి,మనీష్ చంద్రశేఖర్లతో కూడిన జట్టు విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ ఆర్ తిప్పారెడ్డి, అతిథులు,న్యాయవాదులు,విద్యార్థులు పాల్గొన్నారు.




## మానవ హక్కుల యూత్ జిల్లా అధ్యక్షులుగా సోమరాజు ఎన్నిక

**పలమనేరు మేజర్ న్యూస్:** జాతీయ మానవ హక్కులు,నిర్మూలన సంస్థ అనుబంధ సంఘం జిల్లా యూత్ ప్రెసిడెంట్ గా సోమరాజును ఎన్నిక చేసినట్లు ఆ సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి. మునిరత్నం శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా పలమనేరు పట్టణంలో పార్థసారధి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... సోమరాజు యుక్త వయసు నుండి అనేక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని అందించిన సేవలను గుర్తించి మొదట పలమనేరు నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ గా ఎన్నిక చేయడం జరిగిందన్నారు. ఈ మధ్యకాలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనార్థులను ఆదుకోవడంలో చేసిన కృషిని జాతీయ రాష్ట్ర జిల్లా కమిటీలు గుర్తించి చిత్తూరు జిల్లా యువజన సంఘం అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. సోమరాజు మాట్లాడుతూ.... జాతీయ మానవ హక్కుల సంస్థ తనపై పెట్టిన నమ్మకాన్ని కొమ్ము చేయకుండా జిల్లా నలుమూలల పర్యటించి యువజన సంఘాలు ఏర్పాటు చేసి వారి హక్కులు కోసం కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం సోమరాజుకు, మహిళ నాయకులు సరస్వతి, చంద్రకళ, శ్యామల, శ్రీదేవి, మానవ హక్కుల నాయకులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, గుర్రం సుబ్రహ్మణ్యం, మురళి, శివ, తదితరులు పట్టు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు సోమరాజు జిల్లాలో ఉన్న యువత సమస్యల పరిష్కారానికి కృషిచేసి భవిష్యత్తులో రాష్ట్ర యూత్ అధ్యక్షులుగా ఎదగాలని ఆకాంక్షించాచారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని సోమరాజుకు శుభాకాంక్షలు తెలిపారు.




## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**చౌడేపల్లిరూరల్ మేజర్ న్యూస్:** భారత ఉప ప్రధాని దివంగత బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు అందరూ కలిసి మాట్లాడుతూ భారత దేశ రాజకీయ చరిత్రలో సుదీర్ఘకాలం పార్లమెంట్ ఏక సభ్యుడుగా కొనసాగి ప్రపంచ రికార్డులు సాధించిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సమ సమాజం కోసం ఎన్నో పోరాటాలు చేసి స్వాతంత్ర ఉద్యమంలో కూడా తనవంతు పాత్ర పోషించిన పోరాట యోధుడు బాబు అని కొనియాడారు ఈ సందర్భంగా ఘనంగా బాబూజీ కి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బి నరసింహులు హాజరై మాట్లాడారు ఈ కార్యక్రమం ఎం ఎ పి చౌడేపల్లి మండల ఇంచార్జ్ బాజీగం హరిబాబు పగడాల గోవిందు అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో దళిత నాయకులు బ్యాంకు రెడ్డప్ప కులవృత్తి వృతిరేక పోరాట సమితి జిల్లా నాయకులు డాక్టర్ చంద్ర పుంగనూరు ఎం ఎస్ పి ఇన్చార్జ్ మాతంగి నాగభూషణం కో ఇన్చార్జ్ వరగాని ప్రభాకర్ ముత్యాల వెంకటరమణ (చిట్టి)చౌడేపల్లి మండల చౌడేపల్లి మండలం సీనియర్ నాయకులు ఒడ్డప్ప మల్లికార్జున రెడ్డప్ప రాము శేఖర తదితరులు పాల్గొన్నారు.




## నవ సమాజ నిర్మాణానికి పోరాటం చేసిన దళిత జాతి ముద్దుబిడ్డ బాబు జగజీవన్ రామ్

**పూతలపట్టు మేజర్ న్యూస్:** నవ సమాజ నిర్మాణానికి పోరాటం చేసిన దళిత జాతి ముద్దుబిడ్డ మాజీ ఉపరాష్ట్రపతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని దళిత నాయకులు కొనియాడారు. శనివారం పూతలపట్టు మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి మిఠాయిలు పంచి పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాస్తామని రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ జీవరత్నం. నాయకులు షణ్ముగం. మురుగేష్. నాగరాజు. జయపాల్. ఉమాపతి. రాజేంద్ర. వరదరాజులు. గోవర్ధన్. తదితరులు పాల్గొన్నారు.





## మహిళా యూనివర్సిటీలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయతి వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శనివారం స్థానిక పద్మావతి మహిళా వర్సిటీలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వీసీ ప్రొఫెసర్ ఉమ,రిజిస్ట్రార్ రజిని, అధ్యాపకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. నేటి యువతకు ఆయన ఆదర్శనీయులని కొనియాడారు. అలాగే వేదిక్ వర్సిటీలో జగ్జీవన్ రామ్ జయంతిని పుస్కరించుకుని ఆయన చిత్ర పటానికి వర్సిటీ అధికారులు,అధ్యాపకులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ భాస్కరుడు,ఎస్వీయూ అధ్యాపకులు భీమన్న, డాక్టర్ టి ఉమేష్ భట్, డీన్ గోలి సుబ్రమణ్య శర్మ,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు పగటి డ్రామాలు ఆపండి

**తిరుపతిని అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీనే**
**రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్**




**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్ :** గత వైసిపి హాయంలో టిడిఆర్ బాండ్ల జారీలో జరిగిన తీరుపై నగరపాలక సంస్థ కమిషనర్ సమావేశాన్ని ఏర్పాటు చేస్తే భూ బాధితులు తమ సమస్యలతో అధికారులు ముందు ఏ కరువు పెడుతుంటే ఇందుకు కారణమైన వారు పగటిపూట డ్రామాలు వేసుకొని ప్రజల దృష్టిని మరచాలని చూడటం అత్యంత బాధాకరమని రాష్ట్ర యాదవ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ అన్నారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని, ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. తిరుపతి నగరాన్ని ఎంతో దూర దృష్టితో ఆలోచించి అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ అని, గత వైసిపి హాయంలో ప్రజలకు రాష్ట్రవ్యాప్తంగా నరకాన్ని చూపించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషన్ల కోసం కక్కుర్తి పడి శ్రీవారి నిధులను దోచుకోవడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తిరుపతికి పచ్చదనాన్ని అందిస్తున్న చెట్లను డబుల్ డెక్కర్ బస్సులు తీసుకువచ్చి నాశనం చేశారన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల నాణ్యత పై విచారణ జరుగుతుందన్నారు. వీధి నాటకాలతో ప్రజలు హర్షించరని, తమ పాలనలో లోటుపాట్లు ఉంటే తమకు తెలపాలని సూచించారు. 320 కోట్ల తుడా నిధులు ఏం చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ మాట్లాడుతూ శ్రీవారి దర్శనాలపై భూమన కరుణాకర్ రెడ్డి చర్చకు రావాలన్నారు. కొంతమంది కార్పొరేటర్లు వందల కోట్లకు ఎలా పడగలెత్తారో చర్చకు రావాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, రాష్ట్ర బీసీ సాధికార కమిటీ సభ్యులు జగన్నాథం, కట్టా జయరాం యాదవ్, హేమంత్ యాదవ్, సుబ్బు యాదవ్ పాల్గొన్నారు.

# కెనుమాకులపల్లిలో పారిశుద్ధ్య పనులు



**శాంతిపురం మేజర్‌న్యూస్:** కెనుమాకులపల్లి పరస సందర్భంగా పారిశుద్ధ్య పనులు చేపడుతున్న సర్పంచ్ ఏ విజయం కార్యదర్శి అశ్వత్ నారాయణ రోడ్డు ఇరువైపులా జెసిబిలో మట్టిని తొలగించడంతో రోడ్డు ఇరువైపులా వర్షంకు పూడి పైన మట్టిని శుభ్రంగా పక్కకు తొలగించి రోడ్డును శుభ్రపరిచారు ఈ విధంగా మేజర్ పంచాయతీ అయినా కెను మాకుల పల్లి అన్ని గ్రామాల్లోనూ చేపడతామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాధాకృష్ణ కోదండ పాల్గొన్నారు గ్రామస్తులు తెలిపారు.

# టీడీపీ సీనియర్ నాయకులకు ఎమ్మెల్యే పరామర్శ



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పోలవరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. శ్రీకాళహస్తి మండల సీనియర్ నాయకులు చెలికం పాపిరెడ్డి కంటి ఆపరేషన్ చేసుకోగా వారిని ఇంటికి వెళ్లి పరామర్శించారు. కాలు ఆపరేషన్ చేసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రేణిగుంట మండల సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రెడ్డిని వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగజీవన్ రామ్ జయంతి

**పాకాల, మేజర్‌న్యూస్:** ఆర్టీసీ బస్టాండ్ వద్దనున్న ఆటో స్టాండ్ దగ్గర కెవిపిఎస్ సంఘం మండల అధ్యక్షుడు నరేంద్ర అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్ రావు మాట్లాడుతూ జగజీవన్ రామ్ 198వ సంవత్సరంలో ఏప్రిల్ 5వ తేదీన జన్మించారు అని ఆయన తెలిపారు ఆయన భారత దేశంలో ఉప ప్రధానిగా పలు రకాల పదవులు అనుభవించారు అన్నారు సమానత్వం కోసం అహర్నిశలు కృషి చేశారు అని ఆయన స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నారు ఆయన జీవిత విషయాలను మధుసూదన్ రావు వివరించారు ఈ సందర్భంగా నాయకులు జగజీవన్ రావు



కు పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ సంఘం నాయకులు లక్ష్మయ్య, వెంకట్రామయ్య, శేఖర్, అదేవిధంగా ఆటో సంఘం నాయకులు దేవేంద్ర, బాబు, శేఖర్, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ సేవలు ఎనలేనివి, ఆదర్శనీయం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్**
**కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**
**బాబూ జగ్జీవన్ రామ్ సమతావాది : కమిషనర్ మౌర్య**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** భారత దేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది బాబూజగ్జీవన్ రామ్ జీవితం చిరస్మరణీయం, ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ అన్నారు. శనివారం ఉదయం స్వర్గీయ బాబూ జగ్జీవన్‌రామ్ 118వ జయంతి సందర్భంగా తిరుపతి పట్టణంలోని బైరాగి పట్టెడ నందు సాంఘిక సంక్షేమ శాఖ వారి తరపున ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ పార్క్ లోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ మౌర్య, తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, మాజీ మంత్రి పరశ రత్నం తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మీడియాతో మాట్లాడారు. అనంతరం బాబూ జగ్జీవన్ రామ్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఆదర్శనీయమన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర కార్యక్రమంగా జరుపుకోవాలనే ఆదేశాలను అనుసరించి ఈ రోజు ఈ కార్యక్రమం నిర్వహించుకుంటున్నామని అని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ఘనంగా నిర్వహించు కుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అసోసియేషన్ వారు, పలు సంఘాల వారు, అధికారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు. పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, సంక్షేమ హాస్టళ్ల తదితరాల్లో వారి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి, బాబు జగ్జీవన్ రామ్ సేవలను స్మరించుకోవడం జరుగుతోందన్నారు. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్యం సిద్ధించడానికి అలాగే స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేసిన వ్యక్తి అని ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాల ప్రజల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అని తెలిపారు. చాలా చిన్న వయస్సులోనే రాజకీయాల పట్ల ఆకర్షితులై రాజకీయాల ద్వారానే ప్రజలకు మంచి చేయగలమని నమ్మి ఎక్కడో బీహార్‌లోని మారుమూల ప్రదేశం నుండి వచ్చి తన రాజకీయ జీవితంలో ఎంఎల్ఏ, ఎంపిల్సి, మంత్రి, కేంద్రంలో క్యాబినెట్ మంత్రిగా, ఉప ప్రధానిగా వివిధ హోదాలలో



32ఏళ్ల పాటు పనిచేసి నేడు మనందరి మనసులలో నిలిచిపోయారని అన్నారు. పలు శాఖలకు మంత్రిగా పని చేసిన ఆయన కార్మిక శాఖ మంత్రిగా పని చేసినప్పుడు కార్మికులకు వేతనాలు, భద్రత తదితర వాటిపై పలు సంస్కరణలు తీసుకుని వచ్చారని, అవి ఇప్పటికీ అమలులో ఉన్నాయన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని, బలహీన వర్గాలకు చెందిన వారి కోసం సివిల్ ప్రొటెక్షన్ రైట్ యాక్ట్‌ను తీసుకుని వచ్చారని వారి సేవలు ఆదర్శనీయమన్నారు. ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా ఘనంగా చేపట్టి పెద్ద ఎత్తున నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. ప్రజా నాయకుడు సంఘసంస్కర్త ప్రజా సేవకుడు మాజీ ఉప ప్రధాని గా ప్రజలకు సేవ అందించారని కొనియాడారు. ముఖ్యంగా ఎస్సీ ఎస్టీల కు అభివృద్ధికి అనేక సంస్కరణలు చేశారని, స్వాతంత్ర ఉద్యమానికి ఎనలేని కృషి చేశారన్నారు. అలాగే ప్రస్తుత ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వారు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ అమలుతో 20187 కోట్లు రూపాయలను ప్రస్తుత బడ్జెట్ నందు కేటాయించడం జరిగిందనీ, ఖచ్చితంగా ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమ, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, పేదలను అభివృద్ధి పథంలో తీసుకురావాలని సదుద్దేశంతో సిఎం పి4 విధానాన్ని అమలుకు శ్రీకారం చుట్టడం జరిగిందని తీసుకురావడం జరిగింద న్నారు. మున్సిపల్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమం తర్వాత ఇండియన్ పొలిటికల్ సిస్టం ఏర్పడినపుడు బాబూ జగ్జీవన్ రామ్ ఎంతో ప్రముఖ పాత్ర వహించారని, ముఖ్యంగా ఇండో పాక్ యుద్ధం 1971 జరిగినప్పుడు కీలక స్థానంలో ఉన్నారని, అగ్రికల్చర్ మంత్రిగా గ్రీన్ రెవల్యూషన్ రావడానికి కారకులయ్యారు అని పేర్కొన్నారు. సమాన హక్కుల పోరాటానికి కృషి చేశారని, వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పరశ రత్నం, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తిరుపతి మాజీ ఎంఎల్ఏ సుగుణమ్మ బాబూ జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికార అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, డిఎంహెచ్ఓ బాలాజీ నాయక్, సంఘ నాయకులు, సంక్షేమ శాఖ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీల చట్టం లోని అసంబద్ధతులను తొలగించండి




**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** బదిలీల చట్టం లోని అసంబద్ధతులను తొలగించాలని ఎస్టియు నాయకులు డిమాండ్ చేశారు. శనివారం చిత్తూరు నగరంలోని ఎస్టియు చిత్తూరు జిల్లా శాఖ కార్యాలయంలో చిత్తూరు డివిజన్ సమావేశము ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్ మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించి ప్రభుత్వం తీసుకువచ్చిన బదిలీల చట్టంలో అసంబద్ధతలు తొలగించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల నుండి సలహాలు సూచనలు తీసుకున్న నేపథ్యంలో సర్వీస్ పాయింట్ల విషయంలో ఏ ఉపాధ్యాయుడు నష్టపోకుండా అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. స్పెషల్ కేటగిరి, ప్రిఫరెన్స్ ఎల్ క్యాటగిరి లకు సంబంధించి సంఘాలు, ఉపాధ్యాయుల నుండి వచ్చిన వినతుల ఆధారంగా అసంబద్ధాలను తొలగించాలని తెలిపారు. అనంతరం ఎస్ టియు చిత్తూరు జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నప్పటికీ ఉద్యోగులు పెన్షనర్లు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి చొరవ చూపకపోవడం విచారకరమని, వెంటనే 12 వ పిఆర్సి కమిషన్ను చైర్ పర్సన్ నియామకం చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని తెలిపారు. 25 వేల కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్న ఆర్థిక బకాయిలు 11 పి ఆర్ సి కి సంబంధించి అరియర్స్, పదవి విరమణ చెందిన ఉద్యోగ ఉపాధ్యాయుల ఫైనల్ పేమెంట్స్, పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవ్ బకాయిలు, పిఎఫ్ ఏపీ జీఎల్ఐ, తుది మొత్తాలు, లోన్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న డి ఏలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు సీనియర్ నాయకులు పురుషోత్తం, దేవరాజు రెడ్డి, చిత్తూరు ఎస్టియు డివిజన్ కన్వీనర్లు బిక్కు మురళి, ఢిల్లీ ప్రకాష్, ఉపాధ్యక్షులు చంద్రన్ మరియు సంఘ నాయకులు సుబ్రహ్మణ్యం పిళ్లై రంగనాథం, గణపతి, మధుబాబు, చంద్ర, ప్రభు పాల్గొన్నారు.